# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

## డీఎస్సీ తుది కీ విడుదల




సంపుటి : 09 సంచిక : 205 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 02- ఆగస్టు - 2025

## మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి - రూ.600 కోట్లతో అభివృద్ధి

గుడివాడ-కంకిపాడు మధ్య 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం

నిధులు మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం



అమరావతి : కంకిపాడు నుంచి గుడివాడ మధ్యలో 27 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే పనులు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద 600 కోట్ల రూపాయలతో నిధులను ఈ రహదారి కోసం మంజూరు చేసేందుకు కేంద్ర మంత్రి నితిన్ మిగతా..2లో

## ఏపీ పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

ఫలితాలు విడుదల చేసిన హోంమంత్రి అనిత

మంగళగిరిలోని డీజీపీ ఆఫీసులో ఫలితాలు విడుదల చేసిన హోంమంత్రి




అమరావతి : ఆంధ్రప్రదేశ్?లో పోలీసు కానిస్టేబుళ్ల తుది ఫలితాలు విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత వీటిని విడుదల చేశారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చిన కానిస్టేబుల్ పోస్టుల ఫలితాలు ఇప్పుడు విడుదల చేస్తున్నామని అనిత స్పష్టంచేశారు. మొత్తం 6100 పోస్టులకు 5.3 లక్షల దరఖాస్తులు మిగతా..2లో

## కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో లోకేశ్ మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు




- కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీత
- లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపణ

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. 'మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి' అని ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి,

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేరిన కాళేశ్వరం కమిషన్ నివేదిక

- కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్
- గురువారం నివేదికను నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేత
- ముఖ్యమంత్రికి అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి






హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. ఈ రోజు ఆ నివేదిక ముఖ్యమంత్రికి చేరింది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అనేక వైఫల్యాలు ఉన్నాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు బాధ్యులని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వ్యవస్థాగత విధానాలకు విరుద్ధంగా వ్యక్తుల ఇష్టానుసారం పనులు జరిగాయని, ఉన్నతస్థాయి ఒత్తిడులకు తలొగ్గి నిబంధనలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారని, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.


## కేటీఆర్, జగదీష్ రెడ్డికి హైకోర్టులో ఊరట..

- తమపై నమోదైన కేసును కొట్టేయాలని మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి..
- తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు.



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్ , జగదీష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవాళ(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది. తాజాగా ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ.. మిగతా..2లో

## ఓ మహిళ ఇంటికి వెళ్లి స్వయంగా వితంతు పింఛను అందించిన సీఎం చంద్రబాబు



రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ సందడి

జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామంలో చంద్రబాబు పర్యటన

ఓ కుటుంబంతో ఆత్మీయంగా ముచ్చటించిన సీఎం చంద్రబాబు

అమరావతి : ఇవాళ ఆగస్టు 1వ తేదీ కాగా, రాష్ట్రవ్యాప్తంగా మిగతా..2లో

## జగన్ అండ్ కో విచ్చలవిడిగా దోపిడీ,లూటీ చేశారు..

ప్రైవేట్ చేతుల్లో ఉన్న లిక్కర్ వ్యాపారాన్ని జగన్ తన చేతుల్లోకి తీసుకున్నారని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.

మద్యం తయారీ దగ్గర నుంచి అమ్మకం దాకా అంతా జగనే పర్యవేక్షించారని ఆరోపించారు.

చిరు వ్యాపారుల దగ్గర కూడా ఆన్‌లైన్ సేవలు ఉంటాయని...




కానీ వేల కోట్ల వ్యాపారం చేసే లిక్కర్ షాపుల్లో ఎందుకు పెట్టలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. కూటమి నేతలు ఎవరూ, కక్షగట్టి ఎవరినీ అరెస్టులు చేయించడం లేదని, దీనికి వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డే ఉదాహరణ అని తెలిపారు.

- టీడీపీ శ్రేణులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలు
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు'పై దిశానిర్దేశం
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని,

అమరావతి : ప్రజలకు మంచి చేసే పాలన అందించాల్సిన బాధ్యత తమదైతే, ఆ మంచిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేపు ప్రారంభం కానున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు' వంటి అంశాలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని, ప్రజలకు ఆ విషయాలను వివరించాలని సూచించారు.

**అన్నదాత సుఖీభవతో రైతులకు భారీ సాయం**

## ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి



రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,342.92 కోట్లు విడుదల చేసిందని వివరించారు. అర్హులైన రైతుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉండేలా ఎమ్మెల్యేలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా అర్హులు మిగిలిపోతే, 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్

తమ ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. శనివారం నుంచి 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా అర్హుడైన ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000 అందిస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా, రాష్ట్ర వాటా రూ. 5,000, కేంద్రం వాటా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా

చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును పార్టీ యంత్రాంగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు అరకొర సంక్షేమం చేసిందని, పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా రైతులను నిరాశపరిచిందని విమర్శించారు. సంక్షేమం రెండింతలు, ఆనందం రెండింతలు గత ప్రభుత్వంతో పోలిస్తే, మిగతా..2లో

## అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్- యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్?!

- అమెరికాతో కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకునేందుకు భారత్ విముఖత
- యుద్ధ విమానాల కొనుగోలుపై అనాసక్తి
- ట్రంప్ రివెంజ్ టారిఫ్?లకు ప్రతీకారంగా!





ఢిల్లీ : భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తున్నఅమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరుదేశాల మధ్య కుదిరిన ఎఫ్?-35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేకులు పడినట్లు తెలుస్తోంది. ఎఫ్?-35 విమానాల కొనుగోలుపై భారత్ ఆసక్తి చూపడం లేదని బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతం సుంకాల వివాదం నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో భారత్ ముందుకెళ్లాలనుకోవడం లేదని వెల్లడించింది. ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

**టారిఫ్ వార్? ఎఫెక్ట్?**

భారత్‌పై 25శాతం టారిఫ్‌లతోపాటు,

## 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్...




- పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన ట్రంప్
- 10 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలను పెంచిన ట్రంప్
- భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్
- పాకిస్థాన్‌కు 29 శాతం నుంచి 19 శాతానికి తగ్గింపు

ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధిక సుంకాలను విధిస్తూ దాదాపు 70 దేశాలకు షాక్ ఇచ్చారు.

## సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి ఆధారాలు గుర్తించాం

- ఆ బాంబు పేలిన రోజు ఈసీ దాక్కోవడానికి అవకాశం ఉండదని వ్యాఖ్య
- బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపణ
- రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని వెల్లడి
- అధికారి రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని హెచ్చరిక
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఎన్నికల సంఘం

### ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం




ఢిల్లీ : ఓట్ల విషయంలో ఆరు నెలల పాటు సొంతగా దర్యాప్తు జరిపి, అణుబాంబు లాంటి ఆధారాలను గుర్తించామని, ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశం ఉండదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టారు.

# సంపాదకీయం

## ఏడేళ్లు బందీగా సారస్వత మూర్తి

మహాభారతాన్ని ఆంధ్రీకరించిన సారస్వతమూర్తి తిక్కన. వర్ణవివక్ష కారణంగా ఆయన ఏడేళ్లుగా ఓ గదిలో బందీగా ఉంటున్నారు. గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కూడా ఆయన్ను విడుదల చేయలేకపోయారు. అసలు విషయానికొస్తే... నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగణంలో తిక్కనకవి విగ్రహం ఏర్పాటు చేయాలని 2018లో నాటి టీడీపీ ప్రభుత్వం సంకల్పించి, ఆయన కాంస్య విగ్రహాన్ని తయారు చేయించింది. కానీ ఆ విగ్రహం పసిడి రంగుకు చేరువలో ఉండడంతో 'పసుపు ముద్ర' అపవాదు కారణంగా ప్రతిష్ఠకు దూరమైంది. తెలుగువారికి గర్వకారణమైన తిక్కన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చివరి వరకు ప్రయత్నించి విఫలమయ్యారు. కొవిడ్‌తో ఆసుపత్రిలో చేరే ముందు కూడా తిక్కన విగ్రహ ప్రతిష్ఠ విషయమై అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో బాలు మాట్లాడారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేయాలని అభ్యర్థించారు. ప్రముఖుల అభ్యర్థనతో నాటి శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విగ్రహ ప్రతిష్ఠకు పూనుకున్నారు. 2019లో మహోత్సవం పేరుతో తిక్కన విగ్రహ ఆవిష్కరణ, 'తిక్కన తిరునాళ్ల' పేరుతో మూడు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా జరపాలని నిర్ణయించారు. కానీ సరిగ్గా ఆ సమయంలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది. దాంతో తిక్కన విగ్రహాన్ని నెల్లూరు సంగీత కళాశాలలోని ఓ గదిలో ఉంచారు. ఎన్నికల అనంతరం నాటి మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ దృష్టికి కొందరు విగ్రహ ప్రతిష్ఠ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. అప్పటి కలెక్టర్ చక్రధర్‌బాబు అదిగో ఇదిగో అంటూ మీనమేషాలు లెక్కిస్తూ కాలయాపన చేశారు. కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ విగ్రహం, 100 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. అదే ప్రాంగణంలో తిక్కన విగ్రహం కూడా ఏర్పాటు చేయవలసి ఉంది. విగ్రహం అందుబాటులో ఉన్నా, విగ్రహ ప్రతిష్ఠకు సాహిత్య కళాభిమానులు పట్టుబడుతున్నా.. అధికారులు పాలకులేమాత్రం స్పందించడం లేదు. తెలుగుదేశం పార్టీ తయారు చేయించిన విగ్రహం కావడం, దానికితోడు రంగు సమస్య వెంటాడడంతో తిక్కన చీకటిలోనే బందీగా ఉండిపోయారు. రాజకీయ సుడిగుండంలో చిక్కుకుని ఉన్నారు. ఏడేళ్లుగా ఆ సారస్వత 'మూర్తి'కి రాజకీయ రంగులు పులిమి, గదిలో బందీని చేయడం సబబు కాదు. ఈ విషయంపై వెంటనే పాలకులు, అధికారులు స్పందించాలని, కలెక్టరేట్ ప్రాంగణంలో తిక్కన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని చరిత్రకారులు, సాహిత్య అభిమానులు కోరుతున్నారు.దేశంలో రోజూ చిన్న పెద్ద, అనే తారతమ్యం లేకుండా, చదువుకున్న వాళ్లు, నిరక్షరాస్యులు, విద్యార్థులు ఒక్క క్షణాన్ని విస్మరించి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ మధ్య ఉన్నతమైన స్థానాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఆత్మహత్యలకు పాల్పడటం చూసి సమాజం విస్తుపోతోంది. ఆర్థిక భారం అని కొందరు, చదువులలో విజయం సాధించలేదని కొందరు, ప్రేమలో విఫలం అయ్యామని, కుటుంబ కలహాలు ఇలా అనేక కారణాలతో ఎవరికి వాళ్లు ఆ సమస్యల పట్ల నియంత్రణ కోల్పోయి వాళ్ల ప్రాణాలు తీసుకుంటున్నారు. జీవితంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక సమస్యతోనే ఉన్నారు. నిజానికి జీవితమంటే అన్నీ ఎదుర్కొని సాగడమే.. మనిషికి అన్ని సమస్యలు చుట్టుముట్టినప్పుడే సంఘర్షణ మొదలవుతుంది. అప్పుడు నమ్మిన వాళ్లతో ఆ సమస్యలను పంచుకోవాలి. అప్పుడే మనస్సులో బాధ తగ్గుతుంది. ఏ సమస్యనైనా ప్రాణం ఉన్నప్పుడే పరిష్కరించుకోవాలి. ప్రాణం తీసుకుంటే మీ జీవితానికి మీరే మచ్చ తెచ్చుకున్న వాళ్లు అవుతారు.. భారతీయ కుటుంబ వ్యవస్థలో ఆధునిక పోకడల వలన ఎవరికి వారే యమునా తీరే అనేలా నాలుగు గోడల మధ్య ఉండే మనస్పర్థలు, సమస్యలను బజారుకు ఈడుస్తున్నారు.. అవమానాలను తట్టుకోలేని వాళ్లు బలవన్మరణాల వైపు మొగ్గు చూపుతున్నారు.. ఆత్మహత్యకు ముందు ఒక్కక్షణం మనల్ని నమ్ముకున్న వాళ్లను తలుచుకుంటే వారి ఘోష అర్థం అవుతుంది. అనాలోచితంగా మీరు తీసుకునే ఆ ఒక్కక్షణం నిర్ణయం మీ జీవితాలనే కాదు, మిమ్మల్ని నమ్ముకున్న వారి జీవితాలనూ బుగ్గిపాలు చేస్తున్నాయి. చనిపోయి ఏమీ సాధించలేరు, బతికి సాధించి చూపండి.. అప్పుడే మీ బతుకుకి ఒక అర్థం ఉంటుంది. ప్రస్తుతం ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం కమిటీ వేసి ఆ కమిటీలో అన్ని విభాగాలను చేర్చి ఆత్మహతలు చేసుకోవాలనే ఆలోచన వచ్చిన వారికి కౌన్సెలింగ్ ఏర్పరచి వారు బతకడానికి నమ్మకం కలిగించేలా చేయాలి.

# నీళ్లు నమిలిన క్వాడ్!



అమెరికాలో బుధవారం జరిగిన చతుర్భుజ కూటమి (క్వాడ్) దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం అనుకున్న విధంగానే కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో మొన్న ఏప్రిల్ 22న ఉగ్రవాదులు దాడిచేసి 26 మందిని పొట్టన బెట్టుకున్న ఉదంతాన్ని తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటంలో సహకరించుకోవటానికి సిద్ధంగా ఉన్నామని ఉమ్మడి ప్రకటన తెలియజేసింది. 'ఇందుకు కారకులైనవారినీ, దాడిలో పాల్గొన్నవారినీ, వారికి ఆర్థికంగా సహకరించినవారినీ ఎలాంటి జాప్యం లేకుండా శిక్షించటానికి ఐక్యరాజ్యసమితి దేశాలన్నీ తోడ్పడాల'ని సూచించింది. క్వాడ్ వంటి కూటములు ఏర్పడటం వెనకుండే ధ్యేయం సంక్షోభ సమయాల్లో సమష్టిగా అడుగు ముందుకేయటం కోసమే. కానీ ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి వచ్చినట్టు స్పష్టంగా తెలుస్తున్నా ఆ దేశాన్ని వేలెత్తి చూపటానికీ, అటువంటి కార్యకలాపాలు మానుకోవాలని హెచ్చరించటానికీ కూటమిలోని మిగతా మూడు దేశాలూ సిద్ధంగా లేవంటే క్వాడ్ ఆవిర్భావానికి గల ప్రాతిపదికే ప్రశ్నార్థకంగా మిగిలినట్టు లెక్క. పెహల్‌గామ్ ఘటన అనంతరం మన దేశం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడిచేసింది. దానికి ప్రతిగా పాకిస్తాన్ సైన్యం మనపై క్షిపణులతో, డ్రోన్‌లతో దాడికి దిగాక మన దళాలు వాటిని తిప్పికొట్టడంతోపాటు అక్కడి వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయి. ఇరు దేశాల మధ్యా ఇది పూర్తి స్థాయి యుద్ధంగా పరిణమించే సూచనలు కనబడ్డాయి. కారణాలేమైతేనేం...నాలుగు రోజుల అనంతరం కాల్పుల విరమణకు ఇరు దేశాలూ అంగీకరించాయి. ప్రపంచ దేశాలన్నీ ఈ పరిణామాలను ఎంతో ఆందోళనతో గమనించాయి. కానీ ఉమ్మడి ప్రకటన పాక్ పేరెత్తి ఖండించకుండా మర్యాదపూర్వకంగా, లౌక్యంగా మాట్లాడితే ఒరిగేదేమిటి? క్వాడ్ ఈనాటిది కాదు. పద్దెనిమిదేళ్ల క్రితం జపాన్ ద్వారా మన దేశాన్ని ఒప్పించి ఈ కూటమి ఏర్పాటుకు నాంది పలికింది అమెరికాయే. 2007లో కూటమి ఏర్పాటుపై చర్చించటానికి నాలుగు దేశాలూ సమావేశమైనప్పుడే చైనా ఉరిమింది. తనకు వ్యతిరేకంగానే ఈ కూటమి ఏర్పడుతున్నదంటూ నిష్టూరానికి పోయింది. ఏడాది గడవకముందే జపాన్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడి కూటమి నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించింది. 2008లో ప్రభుత్వం మారి ఆస్ట్రేలియా సైతం నిష్క్రమిస్తున్నట్టు తెలియజేసింది. ఇలాంటి పరిస్థితుల్లో 2017లో తిరిగి క్వాడ్‌కు జీవం పోసింది అప్పటి ట్రంప్ ప్రభుత్వమే. అప్పటికల్లా దక్షిణ చైనా, తూర్పు చైనా సముద్ర జలాల్లో చైనా కార్యకలాపాలు పెరిగాయి. 'అన్నీ నేనే... అంతా నాదే' అంటూ పగడాల దిబ్బలు, ఇసుక మేటలు చైనా తన ఖాతాలో వేసుకుంది. అంతటితో ఊరుకోక స్ప్రాట్లీ దీవుల చుట్టూ ఏడు కృత్రిమ దీవుల నిర్మాణం ప్రారంభించింది. ఇది జపాన్‌తో పాటు ఆస్ట్రేలియానూ... ఆ రెండు దేశాలకూ అన్ని విధాలా అండగా ఉంటున్న అమెరికానూ చికాకు పెట్టిన పర్యవసానంగానే క్వాడ్ మళ్లీ పురుడు పోసుకుంది. సారాంశంలో ఇది అమెరికా, చైనాల మధ్య జరిగే ఆధిపత్య పోరులో భాగంగా వచ్చింది. అందులో మనల్ని భాగస్వాముల్ని చేసి తన వివాదాన్ని మనకు కూడా అంటించిన అమెరికా మనకు సమస్య వచ్చినప్పుడు మాత్రం మనవైపుండదని పెహల్‌గామ్ రుజువు చేసింది. మరి ఇలాంటి కూటములు పెట్టి ప్రయోజనమేమిటి? విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి కన్వల్ సిబల్ అన్నట్టు పాకిస్తాన్‌తో మిగిలిన మూడు సభ్య దేశాలకూ, ముఖ్యంగా అమెరికాకూ స్నేహ సంబంధాలుండటం వల్ల ఉమ్మడి ప్రకటనలో నేరుగా దాన్ని ప్రస్తావించటానికి మొహమాటపడి ఉండొచ్చు. మరి అదే పరిస్థితి మనకు ఉందదా? మనకూ, పాకిస్తాన్‌కూ వున్న వైషమ్యాలపై క్వాడ్ పెట్టేనాటికే మిగిలిన మూడు దేశాలకూ అవగాహన ఉండాలి. మరి ఎందుకు కలుపుకొన్నట్టు? ఇలాంటి పరిస్థితి తలెత్తగలదని ఆనాడు తెలియదా? భూగోళంలో ఏమూల ఉగ్రవాదం ఉన్నా దాన్ని నిర్మూలించేదాకా వదలబోమని, దానిపట్ల దయాదాక్షిణ్యాలుండబోవని 2001లో తాను చేసిన శపథం అమెరికాకు గుర్తుందా? క్వాడ్ కూటమి సమావేశానికి ముందు మన విదేశాంగ మంత్రి జైశంకర్ మూడు దేశాల విదేశాంగ మంత్రులతో విడివిడిగా భేటీ అయ్యారు. పెహల్‌గామ్, తదనంతర పరిణామాలపై వారితో చర్చించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ తీరును వివరించారు. బహుశా దాని పర్యవసానంగా కనీసం పెహల్‌గామ్‌ను ప్రకటనలో ప్రస్తావించి చర్య తీసుకోవాలన్న డిమాండైనా చేశారు. లేకుంటే దానికి కూడా దిక్కు లేకపోయేదేమో! పాకిస్తాన్ ఎన్ని తప్పుడు పనులకు పాల్పడుతున్నా అమెరికాకు ఆ దేశమంటే మోజు. 'రెండు దేశాలనూ బెదిరించి యుద్ధం ఆపాన'ని గొప్పలు పోయిన ట్రంప్, ఆ తర్వాత వారం గడవకుండా ఆ దేశ ఆర్మీ చీఫ్‌తో భేటీ అయి పొగడ్తలతో ముంచెత్తారు. చైనాతో మనకు సరిహద్దు వివాదాలున్న సంగతి నిజమే. ఆ విషయంలో మన దేశం రాజీ పడకుండా చర్చలు సాగిస్తోంది. దురాక్రమణకు ప్రయత్నించినప్పుడల్లా ఎదుర్కొంటున్నది. క్వాడ్ ఉనికిలోకి రాకముందునుంచీ అది కొనసాగుతోంది. పరస్పరం సహకరించుకోవటానికీ, ఎదగటానికీ కూటములు అవసరం. అధునాతన సాంకేతికతల్లో తోడ్పడే అత్యంత కీలకమైన ఖనిజాల, ఇతర వనరుల సరఫరాపై చైనా ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా ఎదిగేందుకు, సరఫరాలకు అంతరాయం ఏర్పడకుండా చూసేందుకూ సమష్టిగా కృషి చేయాలని క్వాడ్ తీర్మానించటం హర్షించదగ్గదే. ఈ ఏడాది చివరిలో క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు మన దేశంలో జరుగుతున్న నేపథ్యంలో కూటమి భాగస్వాముల్లో మరింత సదవగాహన, సమన్వయం అవసరమని... కీలక సమయాల్లో నిర్మొహమాటంగా ఉండటం ముఖ్యమని తెలుసుకుంటే మంచిది.


# సంక్షేమానికి 'అగ్రజుల' వాతలు!






సంక్షేమానికి భారీగా కోత పెడుతూ అమెరికా, బ్రిటన్ ఏకకాలంలో తీసుకొచ్చిన బిల్లులు మంగళవారం ఆమోదం పొందాయి. అమెరికాలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బిల్లు సంక్షేమానికి కోత పెట్టడంతో పాటు సంపన్నులు చెల్లించే పన్నుల్ని కూడా తగ్గించింది. అసలే రిపబ్లికన్లకు అరకొర మెజారిటీ ఉన్న సెనేట్‌లో ఆ పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారు. దాంతో అనుకూలురూ, వ్యతిరేకులూ సమంగా ఉన్న సభలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వేసిన ఒక్క ఓటుతో ఆ బిల్లు గట్టెక్కింది. రిపబ్లికన్‌లకు ఆధిక్యత ఉన్న ప్రతినిధుల సభలో అది సునాయాసంగా ఆమోదం పొందుతుంది. బ్రిటన్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వానికి అంత 'అదృష్టం' లేదు. బిల్లుపై లేబర్ పార్టీలో తిరుగుబాటు చెలరేగటంతో ఆఖరి నిమిషంలో ప్రధాని కియర్ స్టార్మర్ దాని తీవ్రతను తగ్గించారు. ఈ కోతల ద్వారా ఖజానాకు ఏటా 600 కోట్ల పౌండ్లు మిగిల్చాలన్నది లేబర్ ప్రభుత్వం ధ్యేయమైనా, బిల్లు గట్టెక్కటానికి వీలుగా దిగిరాక తప్పలేదు. అగ్రరాజ్యాలు రెండింటిలో ఒకే రోజు సంక్షేమానికి కోత పెట్టే బిల్లులు రావటం ప్రభుత్వాల వైఖరిలో వచ్చిన మార్పునకు అద్దం పట్టాయి. తప్పుడు ప్రాథమ్యాలూ, అనవసర వ్యయాలతో ఖజానాలను ప్రభుత్వాలు దివాలా తీయిస్తూ, పర్యవసానంగా వచ్చిపడుతున్న సంక్షోభాల నుంచి గట్టెక్కటానికి పౌరుల పట్ల తమ బాధ్యతల్ని వదిలించుకో జూస్తున్నాయి. అమెరికా నుంచి ఆంధ్రప్రదేశ్ వరకూ చాలా చోట్ల ఈ ధోరణే కొనసాగుతోంది. కాకపోతే ట్రంప్ దేన్నయినా బాహాటంగా చేస్తారు. ట్రంప్ చర్య అమెరికాను రెండు రకాలుగా దెబ్బ తీయబోతోంది. దశాబ్దాలుగా పన్నుల ద్వారా వచ్చే ఆదాయానికి ఈ బిల్లు గండికొడుతుంది. దీన్ని పూడ్చుకోవటానికి ఆయన సంక్షేమంపై పడ్డారు. ఆరోగ్య బీమాకూ, ఆహార కూపన్లకూ కోత పెట్టడం వల్ల 2034 నాటికి అట్టడుగునున్న కోటి 20 లక్షలమంది జనాభాకు ఉన్న కాస్త ఆసరా ఎగిరిపోతుంది. ఆ మేరకు పన్నులు కూడా తగ్గిస్తున్నామన్న రిపబ్లికన్‌ల వాదన అర్థరహితం. ఎందుకంటే పారిశ్రామికవేత్తల మాట అటుంచి వార్షిక ఆదాయం 2,17,000 డాలర్లున్న ఉద్యోగికి 12,500 మేర పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ వార్షిక ఆదాయం 35,000 డాలర్లున్న బడుగు ఉద్యోగికి లబ్ధి కేవలం 150 డాలర్లు. ఖజానా ఆదాయం పడిపోయాక తిరిగి అప్పులు చేయక తప్పదు గనుక 2034 కల్లా అమెరికా రుణం మరో 3.8 లక్షల కోట్ల డాలర్ల మేర పెరుగుతుంది. ప్రభుత్వంలో అనవసర వ్యయాన్ని తగ్గిస్తామనే పేరిట 'డోజ్' ద్వారా భారీయెత్తున ఉద్యోగుల్ని ఇంటికి పంపిన ట్రంప్ ప్రభుత్వం తీరా సంపన్నులపై పన్నులు తగ్గించి దేశ రుణభారాన్ని మరింత పెంచుతోంది. ఇదంతా 2017లో తాను అమలు చేసిన పన్ను కోతల కొనసాగింపేనని ట్రంప్ అంటున్నా అందులో నిజం లేదు. దాన్ని కొనసాగించకపోతే పౌరులు అదనంగా 68 శాతం పన్నులు చెల్లించాల్సి వస్తుందని ఆయన ఊదరగొట్టారు. ఇదంతా అంతర్గత సమస్య. కానీ దీని పర్యవసానాలు అంతర్జాతీయ వాణిజ్యంపై కూడా ఉంటాయి. బహుళజాతి సంస్థలపై పన్ను విధింపు గురించి జీ%-%7, ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ (ఓసీడీఈ)లు 2021లో అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఒకచోట పన్ను రాయితీ పొందిన సంస్థపై వేరే దేశంలో పన్ను విధించటానికి ఈ ఒప్పందం అనుమతిస్తోంది. దాని ప్రకారం ట్రంప్ కోతలతో లాభపడే సంస్థలపై పన్నులు వేసే అధికారం వేరే దేశాలకుంటుంది. కానీ ఈ పరిస్థితిని ట్రంప్ సహిస్తారా? కెనడా వ్యవహారమే ఇందుకు ఉదాహరణ. ఆ దేశం 2021 నాటి ఒప్పందానికి అనుగుణంగానే అమెరికన్ సంస్థలపై డిజిటల్ సర్వీస్ టాక్స్ (డీఎస్‌టీ) విధించింది. కానీ దీన్ని ఉపసంహరించుకోనట్టయితే భారీగా సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించటంతో కెనడా డీఎస్‌టీ వసూలు నిలిపివేసింది. బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్, ఇటలీ సైతం అమెరికా నుంచి ఇలాంటి ఒత్తిళ్లను ఎదుర్కొనక తప్పదు. అవి కెనడా మాదిరిగా రాజీకొస్తాయా లేదా అన్నది చూడాలి. మొత్తానికి ట్రంప్ చర్యల వల్ల అంతర్జాతీయ వాణిజ్యంలో ఒక అనిశ్చితి ఏర్పడబోతోంది. గత ఒప్పందంతో ద్వంద్వ పన్నుల మోత నుంచి తప్పించుకున్న బహుళజాతి సంస్థలు ఇకపై చాలా దేశాల్లో పెద్ద మొత్తంలో పన్నులు చెల్లించాల్సి వస్తుంది. ఇది అంతిమంగా అమెరికాతో చాలా దేశాలకు వైషమ్యం తెస్తుంది. ఆ సంగతలా ఉంచి సెనేట్ ఆమోదించిన కోతల బిల్లుపై ప్రతినిధుల సభలో రిపబ్లికన్ సభ్యులు ప్రభుత్వ వ్యయంపై మరింత కోత విధించాలని పట్టుబడుతున్నారు. అదే జరిగితే సాంఘిక భద్రతకు సంబంధించిన పథకాల్లో అత్యధిక భాగం రానున్న కాలంలో అదృశ్యమవుతాయి. బ్రిటన్‌ది వేరే కథ. మానసిక వైకల్యం కారణంగా ఉద్యోగం చేయలేమంటున్న వారికిచ్చే పింఛన్ నిబంధనల్ని కఠినం చేయటం ద్వారా 480 కోట్ల పౌండ్లు ఆదా చేయొచ్చని స్టార్మర్ ఆశించారు. కానీ స్వపక్షం నుంచి వచ్చిన ఒత్తిళ్లతో ఆ నిబంధనల్ని కొత్త దరఖాస్తుదార్లకు పరిమితం చేశారు. దాంతో ప్రభుత్వం 200 కోట్ల పౌండ్లకు మించి ఆదా చేయలేకపోవచ్చని నిపుణుల అంచనా. రిటైరైన వారికిచ్చే రాయితీలూ వగైరాలపై కూడా కోతలు గణనీయంగా ఉన్నాయి. వీటి పర్యవసానంగా 2030 నాటికి లక్షన్నర మంది పౌరులు పేదరికంలోకి జారుకుంటారని అంటున్నారు. ఏడాది క్రితం అధికారంలోకొచ్చిన స్టార్మర్ కన్సర్వేటివ్ పార్టీ అడుగు జాడల్లో పయనిద్దామని ప్రయత్నించి భంగపడ్డారు. కానీ అమెరికాలో ట్రంప్ మాటే నెగ్గింది. మొత్తానికి రానున్న కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సంక్షేమానికి గడ్డు రోజులే.

# ఆంధ్ర బీసీ కులాలకు సర్కారు వత్తాసు




'మాది మాకే మీది మీకే' అని నినదించి సాధించిన తెలంగాణలోకి దొడ్డిదారిన చేరడానికి విఫలయత్నం చేస్తున్న సోదర ఆంధ్ర బీసీ కులాల పట్ల తెలంగాణ ప్రస్తుత పాలకుల వైఖరి వివాదాస్పదంగా మారింది. ఈ వివాదాస్పద వైఖరికి రాజకీయ దురుద్దేశం, అధికార యావ ప్రధాన కారణం. రెండు రాష్ట్రాల్లోని బీసీ ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించడమే వారి లక్ష్యం. కేంద్రంలోని బీజేపీ సర్కారు కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక విధంగా, బీజేపీయేతర రాష్ట్రాల్లో మరో విధంగా కమలం పార్టీ వైఖరి ఉంటుంది. అందుకు ఈ మూడు ఉదాహరణలను ప్రస్తావించాలి. మొదటిది, మయన్మార్‌కు చెందిన రోహింగ్యాలు దేశంలో వందల ఏండ్లుగా జీవిస్తున్నారని, వారిని భారత పౌరులుగా గుర్తించాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కోరగా, అందుకు ఆయన నిరాకరించారు. అంతేకాదు, 'మన దేశాన్ని 200 ఏండ్లు పాలించిన బ్రిటిష్ వారు ఈ దేశ పౌరులైపోతారా?' అని దీదీని షా ప్రశ్నించారు. రెండవది, జోగి కులం వాళ్లు పుణె కేంద్రంగా 50 ఏండ్లుగా జీవిస్తున్నారు. స్థానికత, కులం సర్టిఫికెట్ ఇవ్వాలన్న వారి డిమాండ్‌ను మహారాష్ట్ర సర్కారు తోసిపుచ్చుతున్నది. వారు స్థానికులు కాదనేది అక్కడి పాలకుల వాదన. అయితే, జోగి కులం వాళ్లు తెలంగాణ నుంచే తమ సర్టిఫికెట్లను తీసుకెళ్తున్నారు. మూడవది, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు చెందిన ఏడు బీసీ కులాలను తొలగించినప్పుడు ఏపీ బీజేపీ ఎంపీలు స్పందించలేదు. మనం కూడా తెలంగాణలో ఉంటున్నప్పుడు ఎందుకు తొలగించాలని కనీసం ప్రశ్నించలేదు? ఆంధ్ర కులాలను తెలంగాణలో కలపాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, తెలంగాణలో మున్నూరు కాపు కులస్తుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ రాష్ట్ర గవర్నర్‌కు లేఖ రాశారు. అలాగే, ఆంధ్ర కులాలను కలిపేందుకు తాము వ్యతిరేకం కాదని తన అనుంగు శిష్యుల ద్వారా బీజేపీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య బీసీ కమిషన్‌కు చెప్పించారు. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. రోహింగ్యాల విషయంలో బీజేపీ వైఖరి సరైందనుకుంటే, మహారాష్ట్రలోని జోగి కులం విషయంలో ఎందుకు భిన్న వైఖరిని అవలంబిస్తున్నట్టు? పోనీ, రోహింగ్యాలు ముస్లింలు అనుకున్నా, లేదా వాళ్లు మన దేశస్తులు కాదనుకున్నా, మహారాష్ట్రలోని జోగి కులం వాళు హిందువులే కదా? ఆంధ్ర బీసీ కులాలు హిందువులైనప్పుడు, తెలంగాణ బీసీ కులాలు హిందువులు కాదా? తెలంగాణ ప్రజలతో మమేకం కాలేని ఆంధ్ర వాళ్లని తెలంగాణ బీసీలుగా కలపడానికి ఎందుకు అంగీకరించాలి? కె.లక్ష్మణ్, ఆర్.కృష్ణయ్య, ఏపీ బీజేపీ రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ, హోంమంత్రి అమిత్ షాకు మేం వేసే మౌలిక ప్రశ్న ఇదే. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలగించిన బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చడానికి సానుకూలంగా అధ్యయనం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ మేరకు ఎన్నికల మ్యానిఫెస్టో పేజీ నెంబర్ 31లో పొందుపరిచింది. అయితే, ఇక్కడ గ్రహించాల్సింది ఏమంటే.. తాము అధికారంలోకి వస్తే ఆంధ్ర బీసీ కులాలను తెలంగాణ బీసీ జాబితాలో చేరుస్తామని కాంగ్రెస్ స్పష్టంగా చెప్పలేదు. తొలగించిన కులాలు ఆంధ్ర కులాలని, వాటినే తిరిగి చేరుస్తామని ముందే స్పష్టంగా చెప్పి ఉంటే కాంగ్రెస్ గెలిచేదే కాదు. 'లక్ష లేదా రెండు లక్షల ఓట్లున్న ఆంధ్రా ఓట్ల కోసం తెలంగాణలోని రెండు కోట్ల జనాభా ఉన్న సామాజికవర్గాన్ని వదులుకుంటారా?' అని ఆంధ్ర వలసవాదుల అనుకూల పాలకులను ప్రశ్నిస్తున్నాం. అధికారం, ధనం కోసం అబద్ధపు హామీలు ఇవ్వడం, తప్పుడు వాగ్దానాలు చేయడం కాంగ్రెస్‌కు పరిపాటిగా మారిపోయిందని చెప్పటానికి ఇదొక సజీవ సాక్ష్యం. ఇది ముమ్మాటికీ తడిగుడ్డతో గొంతు కోయడమే. ఆంధ్ర బీసీ కులాలను చేర్చే విషయమై ఆగమేఘాల మీద, హడావుడిగా బీసీ కమిషన్ ప్రజాభిప్రాయాన్ని ఎందుకు సేకరిస్తున్నట్టు? ఈ విషయమై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని, అందుకే తాము ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సి వచ్చిందని బీసీ కమిషన్ బుకాయిస్తున్నది. అదే నిజమైతే జిల్లాలవారీగా ఎందుకు జరపలేదు? అనేక రకాల ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఎన్నిసార్లు అడగలేదు? వాటన్నింటికి రాష్ట్ర సర్కారు ఇదే విధంగా ఆగమేఘాలపై జవాబులు చెప్పిందా? ఆంధ్ర కులాల చేర్పు విషయంలోనే ప్రత్యేక శ్రద్ధ ఎందుకు? బీసీ కులాలపై కుల బహిష్కరణలు, దాడులను నిరోధించే లక్ష్యంతో వివిధ బీసీ కుల సంఘాలతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఈ విషయమై బీసీలకు అవగాహన కల్పించాలని, బీసీ కులాల మధ్య సోదరభావాన్ని పెంపొందించే బాధ్యత తీసుకోవాలని కుల నిర్మూలన వేదిక తరఫున ఏప్రిల్ 7న బీసీ కమిషన్‌కు లేఖ ఇచ్చాం. ఈ అంశాన్ని కమిషన్ ఇప్పటివరకు పట్టించుకోలేదు. కానీ, ఆంధ్ర బీసీ కులాలను తెలంగాణలో చేర్చడం గురించి వెంటనే ప్రజా సేకరణ చేపట్టింది. ఆంధ్ర కులాలను కలిపే సందర్భంగా బీసీ కమిషన్ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన కొంతమందిని ఉద్దేశిస్తూ 'మీరు తెల్ల బట్టలు వేసుకోవాల్సింది కాదు, చేపలు పట్టుకోవాల్సింది' అని కించపరచటం దేనికి సంకేతం? కమిషనే సామాజికంగా అవమానిస్తే ఎట్లా? తెలంగాణ బీసీ జాబీతాలో చేరే 27 కులాల్లో కళింగ కులం ఒకటి. ఈ కులం గురించి బీసీ కమిషన్ ఒక విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అదేమిటంటే రాష్ట్ర సచివాలయంలో ఆ కులానికి చెందిన 800 మంది వరకు ఉద్యోగులు ఉన్నారు. అంటే వాళ్ల ప్రాతినిధ్యం ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవాలి. అన్నవరం, తిరుపతి దేవస్థానంలో వారు పూజారులుగా ఉండటమంటే వాళ్లు ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకోవాలి. కాబట్టి, ఆంధ్ర బీసీ కులాలను చేర్చే విషయమై బీసీ కమిషన్ ద్వారా స్వాగతించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలి. సుప్రీంకోర్టులో అనుకూల నివేదికలను సమర్పించడాన్ని వెంటనే ఆపాలి. ఆంధ్ర వలసవాదాన్ని పీడిత కులాలపై గుదిబండగా మార్చవద్దని డిమాండ్ చేస్తున్నాం. కాదు, కూడదని ముందుకెళ్తే మరో ఉద్యమం తప్పదు. ఉద్యమం తప్పని పరిస్థితి తలెత్తితే జెండాలు, ఎజెండాలు పక్కనపెట్టి బీసీలు మరోసారి సంఘటితం కావాలి.

# కరీంనగర్ టూ తిరుమల..? తక్కువ ఖర్చుతో నయా టూర్ ప్యాకేజ్ మీ కోసమే..







మీరు కరీంనగర్ నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్లాన్ చేస్తున్నారా.? కానీ ఖర్చు విషయంలో వెనకాడుతున్నారా.? అయితే దిగులు పడాల్సిన అవసరం లేదు. మీ కోసం ఇండియన్ రైల్వే కాటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ (%×= జుజ%) బడ్జెట్ టూర్ ప్యాకేజ్ ప్రకటించింది. మరి ఆ ప్యాకేజీ వివరాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం.. ఐఆర్సీటిసి ప్రకటించిన ప్యాకేజీ పేరు కరీంనగర్ నుండి తిరుపతి. దీని %బాఽ=005ూా%. ఈ టూర్ ప్యాకేజీలో తిరుపతి, శ్రీ కాళహస్తి కవర్ అవుతాయి. అయితే ఈ టూర్ ప్రతి గురువారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ రైలు ద్వారా కొనసాగుతుంది. ఈ యాత్ర మొత్తం 3 రాత్రులు, 4 రోజులు ఉంటుంది.


ఈ టూర్ ప్యాకేజీ తొలిరోజు సాయంత్రం 07:19 గంటలకు కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొనసాగుతుంది. 08:05 గంటలకు పెద్దపల్లి, 09:15 గంటలకు వరంగల్, 11:00 గంటలకు ఖమ్మంలో బోర్డింగ్ పాయింట్స్ ఉన్నాయి.

ఓవర్ నైట్ జర్నీ చేసిన తర్వాత రెండవ రోజు తిరుపతికి ఉదయం 07.50 గంటలకు చేరుకుంటారు. వెంటనే హోటల్‌ల్లో చెక్ ఇన్ అవుతారు. ఫ్రెష్ అయిన తర్వాత, తిరుచానూరు పద్మావతి, శ్రీ కాళహస్తి ఆలయాలు దర్శించుకొని హోటల్‌కు తిరిగి వస్తారు. రాత్రికి తిరుపతిలో బస చేస్తారు.

మూడవ రోజు తెల్లవారుజామున 02:30 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి ఉచిత క్యూ దర్శనం కోసం తిరుమలలో దిగుతారు. మధ్యాహ్నం దర్శనం పూర్తయిన తర్వాత హోటల్‌లో చెక్ అవుట్ చేసి సాయంత్రం తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకొని కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో రాత్రి 08:15 గంటలకు రిటర్న్ జర్నీ ఉంటుంది. తర్వాతి రోజు ఉదయం 03:26 గంటలకు ఖమ్మం, 04:41 గంటలకు వరంగల్, 05:55 గంటలకు పెద్దపల్లి, 08:40 గంటలకు కరీంనగర్ చేరుకుంటారు. దీంతో టూర్ పూర్తి అవుతుంది.

ఈ టూర్ ప్యాకేజి స్లీపర్, థర్డ్ ఏసి అందుబాటులో ఉంటాయి. ధరల విషయానికి వస్తే స్టాండర్డ్ (స్లీపర్) సింగిల్ షేరింగ్ కోసం రూ. 12120, ట్విన్ షేరింగ్ అయితే రూ. 9030, ట్రిపుల్ షేరింగ్ రూ. 7250, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 4790, విత్ అవుట్ బెడ్ రూ. 3730గా ఉంది. అలాగే కంఫర్ట్ (థర్డ్ ఏసి)గాను సింగిల్ షేరింగ్ కోసం రూ. 14030, ట్విన్ షేరింగ్ అయితే రూ. 10940, ట్రిపుల్ షేరింగ్ రూ. 9160, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 6700, విత్ అవుట్ బెడ్ రూ. 5640గా నిర్ణయించారు.

# పాము కాటు వేస్తే పొరపాటున కూడా ఇలా చేయవద్దు.. ప్రాణాలు పోవచ్చు సుమా..




వర్షాకాలంలో పాములు తమ పుట్టల నుంచి బయటకు వచ్చి.. ఆశ్రయం కోసం పిలవని అతిథులుగా ఇంటిలోకి కూడా చేరుకుంటాయి. ముఖ్యంగా గ్రామీణప్రాంతం వారు ఈ సీజన్ లో పాములతో సహవాసం చేయాల్సిందే. ఒకొక్కసారి పాములు కాటు వేస్తాయి. అయితే ఇలా విషపూరితమైన పాము కాటు వేసిన తర్వాత ప్రతి నిమిషం విలువైనదని గుర్తుంచుకోవాలి. వెంటనే ప్రాథమిక చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. వంటింటి చిట్కాలను పాటిస్తూ ఆస్పత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం చేయవద్దు లేదా సమయాన్ని వృధా చేయవద్దు. సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. వర్షాకాలంలో ముఖ్యంగా పచ్చదనం ఎక్కువగా ఉండే గ్రామీణ, కొండ ప్రాంతాలలో పాము కాటు కేసులు పెరుగుతాయి. భారతదేశంలో పాము కాటు తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. %ఔనూ% నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 4.5 నుంచి 5.4 మిలియన్ల మంది పాములు కాటుకు గురవుతున్నారు. వీటిలో 1.8 నుంచి 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఈ మరణాలు విషపూరితమైన పాముల కాటు ప్రభావం వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచంలోనే పాము కాటు వలన భారతదేశంలో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయి. భారతదేశంలో పాము కాటు కారణంగా ఏటా దాదాపు 1.2 మిలియన్ల మంది మరణిస్తున్నారు. అంటే ప్రతి సంవత్సరం దాదాపు 58,000 మరణాలు నమోదవుతున్నాయి. భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్స్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ ప్రకారం.. భారతదేశంలో 90 శాతం మందిని నాలుగు రకాల పాములే కాటు వేస్తున్నాయి. అంటే కట్లపాము, నాగుపాము, ఇండియన్ కోబ్రా, రస్సెల్స్ వైపర్ వంటి పాములు కాటు వేస్తున్నాయి. ఈ రోజు పాము కరిస్తే తక్షణం ఎలా చికిత్స అందించాలో తెలుసుకుందాం..

**పాము కాటు వేస్తే ఏమి చేయాలంటే**

పాము విషం శరీరంలోని అనేక భాగాలను దెబ్బతీస్తుంది. ఇది రక్తస్రావం, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటు, కండరాల విచ్ఛిన్నం, మరణానికి కూడా కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో పాము కరచిన వెంటనే బాధితుడిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం. వెంటనే యాంటీ-వెనమ్ ఇవ్వాలి. శరీరంలోని విషం ప్రభావాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుతుంది. ఈ చికిత్స సురక్షితమైనది. పాము కాటు వేసినప్పుడు వంటింటి చిట్కాలను అనుసరిస్తూ బాధితుడికి ఆస్పత్రికి తీసుకుని వెళ్ళడం ఆలస్యం చేస్తే.. అతని పరిస్థితి దిగజారి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది.

**పాము కాటుకు ప్రథమ చికిత్స**

పాము కాటు వేసిన వెంటనే ఏమి చేయాలంటే.. ముందు భయపడవద్దు. ప్రశాంతంగా ఉండాలి. శరీర కదలికలను తగ్గించాలి. ఎందుకంటే శరీరం కదులుతూ ఉంటే విషం శారీరం అంతా వ్యాపిస్తుంది. బాధితుల శరీరం మీద ఉన్న నగలు లేదా బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తే.. వాటిని వెంటనే తీసివేయండి. పాము కాటు వేసిన భాగాన్ని కిందకు వేలదీయండి. రోగిని ఎడమ వైపుకు పడుకోబెట్టి.. కుడి కాలును వంచి.. తలను చేతితో ఆసరాగా ఉంచాలి. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్ళండి.

**పాము కాటు తర్వాత పొరపాటున కూడా ఈ పనులు చేయవద్దు**

కాటు వేసినప్పుడు కల్గిన గాయాన్ని కడగకండి. కరిచిన భాగంపై గట్టిగా కట్టు కట్టకండి. మంచు లేదా చల్లని వస్తువులను పూయకండి. గాయాన్ని కోయకండి లేదా విషం నోటితో పీల్చకండి. మద్యం లేదా కెఫిన్ ఉన్న వస్తువులను తినకండి. సొంతంగా మందులు తీసుకోకండి. ఎక్కువగా నడవడం లేదా పరిగెత్తడం మానుకోండి. పామును చంపడానికి లేదా పట్టుకోవడానికి ప్రయత్నించకండి. వంటింటి చిట్కాలపై ఆధారపడకండి.



**ఏ విషయాలను గుర్తుంచుకోవాలంటే**

గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా పాము కాటు కేసులు నమోదు అవుతాయి. దాదాపు 60-80% కేసులలో పాములు పాదాల మీద లేదా చీలమండలపై కాటు వేస్తాయి. పొలాల్లో పనిచేసేటప్పుడు ఎల్లప్పుడూ బూట్లు ధరించండి. ఇళ్లలో దీపాలు వెలిగించండి. పాములు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచండి. వర్షాకాలంలో

## వీకెండ్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? హైదరాబాద్ నుండి వన్ డే ట్రిప్..

# ఈ టూర్‌తో బోలెడంతా ఆరోగ్యం మీ సొంతం..!




ట్రెక్కింగ్

అనంతగిరి హిల్స్.. హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న అత్యంత అందమైన కొండ ప్రాంతాల్లో ఇది ఒకటి. ఈ ప్రదేశం దట్టమైన అడవులు, జలపాతాలు, కాఫీ తోటలు, పచ్చని లోయలతో నిండి ఉంటుంది. నగర జీవన హడావిడి నుండి దూరంగా, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోవాలనుకునే వారికి అనువైన గమ్యస్థానం. హైదరాబాద్‌కు చాలా దగ్గర ఉంటుంది. కాబట్టి..రోడ్డు మార్గంలో వెళితే సుమారు 2-2.5 గంటల ప్రయాణంలో ఇక్కడికి చేరుకోవచ్చు. ఒక్క రోజులో ఈ ట్రిప్ ఎంజాయ్ చేసి రావొచ్చు. వికారాబాద్ జిల్లాలోని ఈ అనంతగిరి కొండలు దట్టమైన అడవులు, కొండలతో నిండి ఉంటుంది. ఇక్కడ ట్రెక్కింగ్ చేయడానికి చాలా అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. అనంత పద్మనాభ స్వామి ఆలయం నుండి కొండ శిఖరం వరకు ట్రెక్కింగ్ చేయడం ప్రతి ఒక్కరికీ మర్చిపోలేని అనుభూతినిస్తుంది. . ఈ సమయంలో.. మీరు పురాతన గుహలు, చిన్న చిన్న జలపాతాలు, సుందరమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. అందమైన అనంతగిరి కొండల్లో ఆధ్యాత్మికతకు నిలయమైన పద్మనాభ ఆలయం కూడా ఉంటుంది. ఎటుచూసిన పచ్చటి ఔషధ మొక్కలు మంచి సువాసనను వెదజల్లుతుంటాయి. అందుకే సీజన్ ఏదైనా సరే.. వేలాది మంది పర్యాటకులు అనంతగిరి అందాలను చూసేందుకు ఇక్కడకు వస్తుంటారు. మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తున్నాయి. అనంతగిరి హిల్స్‌లో చిన్న చిన్న జలపాతాలు, వ్యూ పాయింట్లు కూడా ఉన్నాయి. ఇక్కడి వచ్చే పర్యాటకులకు ఫోటోలు తీసుకునేందుకు అద్భుతమైన ప్రదేశాలు. ఇక సూర్యాస్తమయ దృశ్యాలు ఇక్కడ నుండి చూడటానికి అద్భుతంగా ఉంటాయి.

అనంతగిరి కొండలపై మానవాళికి ఉపయోగపడే ఎన్నో రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు సహజ సిద్ధంగా పెరుగుతున్నాయి. వీటి సంరక్షణకు ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతగిరికి వచ్చే దారిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో ఔషధ వనాన్ని నిర్మించారు. సుమారు 30 రకాల ఔషధ మొక్కలను అక్కడ ప్రత్యేకించి నాటారు. ఇకపోతే, అనంతగిరి హిల్స్‌కు హైదరాబాద్ నుండి 163 రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. రోడ్డు ఇరుపక్కలా పచ్చని పొలాలు, చిన్న గ్రామాలు, కొండల మధ్య గుండా వెళుతుంది. మీరు సొంత వాహనంలో లేదా టాక్సీ ద్వారా కూడా ఇక్కడికి ప్రయాణించవచ్చు. బస్సు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. కానీ సౌలభ్యం కోసం కారు లేదా బైక్ ఉత్తమం. అంతేకాదు.. వర్షాలు పడ్డాయి. పచ్చగా మారి మరింత అందంగా కనిపిస్తుంటుంది..అందుకే ఇప్పుడే అనంతగిరి హిల్స్ ట్రిప్‌కి ప్లాన్ చేసుకోండి.

## అబ్బ.. కారంగా ఉంటాయని దూరం పెట్టేరు.. ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. అవును పచ్చి మిరపకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడాని సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పచ్చి మిరపకాయ పేరు వింటేనే.. చాలా మంది భయపడతారు.. దీని మంట నషాళానికి ఎక్కుతుంది. ఎందుకంటే కారంగా ఉండటం వల్ల దానికి చాలా మంది దూరంగా ఉంటారు. అయితే.. దాని పోషక విలువలు గురించి తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరని.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువగా ఉంటాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. పచ్చి మిరపకాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

**పచ్చి మిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**

చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది అందం పెరుగుతుంది: పచ్చి మిరపకాయలు విటమిన్ సి గొప్ప వనరుగా పరిగణిస్తారు. దీనితో పాటు ఇందులో బీటా-కెరోటిన్ కూడా ఉంటుంది.. ఈ రెండు పోషకాలు మన చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మం మెరుపు, బిగుతు, మెరుగైన ఆకృతిని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటుంది: పచ్చి మిరపకాయలలో కూడా చాలా ఐరన్ ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి చాలా ముఖ్యమైనది. దీని కారణంగా, మన శరీరానికి శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.. దీంతో మీరు ఎలాంటి అలసటను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.. ఇనుము మన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా బ్రెయిన్ ను చురుకుగా ఉంచుతుంది.. శరీర ఉష్ణోగ్రత నియంత్రించబడుతుంది: పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కనిపిస్తుంది. ఇది మెదడులోని హైపోథాలమస్ శీతలీకరణ కేంద్రాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతుంది. భారతదేశం వంటి వేడి దేశాల ప్రజలకు పచ్చి మిరపకాయలను నమలడం ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి ఉండటం వల్ల, ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా జలుబు %-% దగ్గుతో బాధపడేవారికి, పచ్చి మిరపకాయలు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.. ఎందుకంటే ఇది శ్లేష్మాన్ని పలుచన చేస్తుంది.

## డయాబెటిస్ రోగులకు అలర్ట్.. ఇలాంటి తప్పులు చేశారో షుగర్ అస్సలు కంట్రోల్ కాదు..




డయాబెటిస్ అనేది ఒక వ్యాధి.. దీనిని సకాలంలో నియం త్రించకపోతే శరీరంలోని అనేక భాగాలు నెమ్మదిగా దెబ్బ తింటాయి. దీనికి కారణం కేవలం వ్యాధి మాత్రమే కాదు, మనం రోజూ చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు.. వీటిని మనం తరచూ విస్మరించడం వల్ల మరింత ప్రమాదంలో పడతామని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. ప్రస్తుత కాలంలో మధుమేహం కేసులు భారీగా పెరుగుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో జీవనశైలి, మనం తీసుకునే ఆహారం పై దృష్టిసారించడం మంచిది.. దీంతో రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు వైద్యనిపుణులు.. అయితే.. డయాబెటిస్ రోగులకు అతిపెద్ద సవాలు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం.. తరచుగా ప్రజలు మందులు తీసుకుంటారు.. వారి ఆహారంపై కూడా శ్రద్ధ చూపుతారు.. కానీ ఇప్పటికీ వారి చక్కెర స్థాయి కొన్నిసార్లు అమాంతం పెరుగుతుంది.. కొన్నిసార్లు అకస్మాత్తుగా తగ్గుతుంది. ఈ పరిస్థితి.. చికిత్స లేకపోవడం వల్ల మాత్రమే కాదు, జీవనశైలి, అలవాట్లలో కొన్ని చిన్న తప్పుల వల్ల వస్తుంది. రక్తంలో చక్కెర ఎందుకు అదుపులో ఉండదు.. ఇది ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే, ఔషధం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. మీ జీవనశైలి, ఆహారం, ఒత్తిడి స్థాయి %-% కార్యాచరణపై శ్రద్ధ చూపడం ముఖ్యం. ఈ సాధారణ తప్పులను నివారించడం ద్వారా, మీరు చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, మధుమేహం సమస్యల నుండి కూడా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. మీరు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి కూడా ప్రయత్నిస్తుంటే, ఈ సాధారణ తప్పులను నివారించడం చాలా ముఖ్యం..

**సక్రమంగా తినకపోవడం ఆహార ప్రణాళికను పాటించకపోవడం**

మధుమేహంలో సమయానికి, సమతుల్య పద్ధతిలో తినడం చాలా ముఖ్యం. చాలా మంది మందులపై ఆధారపడతారు.. దీంతో ఏదైనా తినవచ్చని అనుకుంటారు.. కానీ ఇది అతిపెద్ద తప్పు. కొన్నిసార్లు ఎక్కువసేపు ఆకలితో ఉండటం లేదా ఒకేసారి ఎక్కువగా తినడం రెండూ రక్తంలో చక్కెరను పెంచుతాయి. తెల్ల రొట్టె, బియ్యం, స్వీట్లు, ప్యాక్ చేసిన ఆహారాన్ని నివారించండి.

**వ్యాయామం లేకపోవడం లేదా చాలా తక్కువ కదలికలు**

రక్తంలో చక్కెర నియంత్రణలో శారీరక శ్రమ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు రోజంతా కూర్చుని ఎటువంటి వ్యాయామం చేయకుండా ఉంటే, శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వం తగ్గుతుంది. ప్రతిరోజూ 30 నిమిషాల నడక, యోగా లేదా తేలికపాటి వ్యాయామం కూడా చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**మందులు సకాలంలో తీసుకోకపోవడం లేదా వాటిని మీరే మార్చుకోకపోవడం**

చాలా మంది వైద్యుడిని సంప్రదించకుండానే ఔషధం తీసుకోవడం లేదా మోతాదు పెంచడం లేదా తగ్గించడం మర్చిపోతారు. ఇది అకస్మాత్తుగా చక్కెర స్థాయిని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. కొన్నిసార్లు ఇంటి నివారణల కోసం ప్రజలు ఔషధం తీసుకోవడం మానేస్తారు.. ఇది ప్రమాదకరం కావచ్చు.

**నిద్ర లేకపోవడం ఎక్కువ ఒత్తిడికి గురికావడం**

మానసిక ఒత్తిడి నిద్ర లేకపోవడం వల్ల మధుమేహం మరింత తీవ్రమవుతుంది. మీరు ఒత్తిడికి గురైనప్పుడు, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది. ప్రతిరోజూ 7-8 గంటల నిద్ర, ధ్యానం వంటి పద్ధతులు ఒత్తిడిని తగ్గిస్తాయి.

**రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పర్యవేక్షించకపోవడం**

మీరు డయాబెటిక్ రోగి అయితే, వారానికి కనీసం 2-3 సార్లు మీ చక్కెర స్థాయిని తనిఖీ చేసుకోవడం ముఖ్యం. చాలా సార్లు ప్రజలు ఏవైనా లక్షణాలు కనిపించే వరకు వారి రక్తంలో చక్కెరను తనిఖీ చేసుకోరు. కానీ ఎటువంటి లక్షణాలు లేకుండా కూడా రక్తంలో చక్కెర ఎక్కువగా లేదా తక్కువగా ఉండవచ్చు.. కావున ఎప్పటికీ తనఖీలను మర్చిపోవద్దు..

**తగినంత నీరు తాగకపోవడం అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం**

తక్కువ నీరు త్రాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం పెరుగుతుంది. అలాగే, చాలా మంది పండ్ల రసాలు ఆరోగ్యకరమైనవని భావించి తాగుతారు.. అయితే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది.. ఇది చక్కెర స్థాయిని పెంచుతుంది.

**డాక్టర్ నుండి క్రమం తప్పకుండా ఫాలో-అప్ తీసుకోకపోవడం..**

మీరు చాలా కాలంగా డయాబెటిక్ రోగి అయితే, మందులతోనే కాకుండా క్రమం తప్పకుండా తనిఖీ చేయడం ద్వారా కూడా నియంత్రణ సాధ్యమవుతుంది. లిపిడ్ ప్రొఫైల్ మూత్రపిండాల పనితీరు వంటి పరీక్షలు

## స్టాక్ మార్కెట్లలో రికవరీ 1961 పాయింట్ల వృద్ధితో సెన్సెక్స్ 24 వేలకు చేరువలో నిఫ్టీ



అదానీ గ్రూపుపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో ప్రాసిక్యూటర్ల అభియోగాల నేపథ్యంలో గురువారం నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు శుక్రవారం పుంజుకున్నాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1961.32 పాయింట్లు (2.54 శాతం) పుంజుకుని 79,117.11 పాయింట్లకు చేరుకున్నది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 555 పాయింట్లు (2.38 శాతం) లబ్ధితో 23,905 పాయింట్ల వద్ద స్థిర పడింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.2 లక్షల కోట్లు పెరిగి రూ.432.55 లక్షల కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ లతోపాటు టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ ఇండెక్సులు దాదాపు మూడు శాతం పుంజుకున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, మెటల్, హెల్త్ కేర్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్సులు 1-2 శాతం మధ్య లాభ పడ్డాయి. ఈ నెల 16తో ముగిసిన వారానికి అమెరికాలో నిరుద్యోగిత 6,000 తగ్గి ఏడు నెలల కనిష్టానికి పడిపోయింది. అమెరికాలో హెల్తీ లేబర్ పరిస్థితులు భారత ఐటీ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తాయి. అదానీ గ్రూపు షేర్లు ఆరు శాతం వరకూ తిరిగి పుంజుకున్నాయి. అంబుజా సిమెంట్ ఆరుశాతం, ఏసీసీ 4 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 2.5 శాతం, ఇతర సంస్థలు 1-2 శాతం మధ్య పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పరిస్థితులతోపాటు మహారాష్ట్రలో మహాయుతి కూటమి అధికారంలోకి వస్తుందన్న అంచనాలు ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలోపేతం చేశాయి. ఇక ప్రభుత్వ రంగ బ్యాంకులు %-% ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్టాక్స్.. రికవరీకి దోహద పడ్డాయి.

### ఉద్యోగులకు షాక్ 500 మందిపై

## వేటుకు సిద్ధమైన ఓలా ఎలక్ట్రిక్



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. పేలవమైన సేల్స్?, సర్వీసింగ్‌పై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో కొలువుల కోతకు సిద్ధమైంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. లాభాల మార్జిన్, లాభదాయకతను మెరుగుపరచడం కోసం పునర్నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యకలాపాల సామర్థ్యాన్ని కూడా పెంచేందుకు చర్యలు అవసరమని కంపెనీ భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో సతమతమవుతోన్న విషయం తెలిసిందే. సంస్థ కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులు ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ విషయంపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. అంతేకాదు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం కూడా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## జియో, ఎయిర్‌టెల్‌లకు షాక్

### సెప్టెంబర్‌లో కోటి మంది మొబైల్ కస్టమర్లు గుడ్‌బై
### బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పరిధిలోకి మరో 8.5 లక్షలు


ప్రైవేట్ టెలికం దిగ్గజాలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టారిఫ్‌లను పెంచిన నాటి నుంచి వరుసగా మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలకు సెప్టెంబర్ నెలలోనూ ఏకంగా కోటి మంది వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు కోల్పోయారు. ఇదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు మాత్రం 8.5 లక్షల మంది మొబైల్ యూజర్లు చేరారని టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది.




సెప్టెంబర్ నెలలో రిలయన్స్ జియో 79.69 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, భారతీ ఎయిర్‌టెల్ 14.34 లక్షల యూజర్లు, వొడాఫోన్ ఐడియా నెట్‌వర్క్ నుంచి 15.53 లక్షల మంది వెళ్లిపోయారు. సెప్టెంబర్ చివరి నాటికి జియో మొబైల్ సబ్‌స్క్రైబర్లు 46.37 కోట్లు, ఎయిర్‌టెల్‌కు 38.34 కోట్లు, వొడాఫోన్ ఐడియా 21.24 కోట్ల మంది ఉన్నారు. అలాగే ఇదే సమయంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కింద 9.18 కోట్ల మంది ఉన్నారు. జూలై నెలలో మొబైల్ టారిఫ్ చార్జీలను 10-27 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రైవేట్ టెలికం దిగ్గజాలు ప్రకటించాయి. దీంతో మొబైల్ కస్టమర్లు బీఎస్ఎన్ఎల్ బాట పట్టారు.


## అదానీపై యూఎస్ కేసు ఎఫెక్ట్
## రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి

అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్




క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది. సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యధాతథంగా కొనసాగాయి.

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ



### మరో 8 పైసలు పతనం
### తొలిసారి 84.50 వద్దకు విలువ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. గురువారం మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మరో 8 పైసలు నష్టపోయి తొలిసారి 84.50 వద్దకు చేరింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి, అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన ముడి చమురు ధరలు, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తకర పరిస్థితులు.. ఇలా అనేకాంశాలు ఫారెక్స్ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య తిరిగి ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో అమెరికా డాలర్.. ఇన్వెస్టర్లకు సురక్షితంగా కనిపిస్తున్నదని చెప్తున్నారు. ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ), ముఖ్యంగా ఎఫ్ఐఐ తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇది కూడా రూపాయిపై ఒత్తిడిని పెంచిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, రూపాయి విలువ మరింతగా పడిపోతే దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఆ ప్రభావం పెద్దగానే ఉంటుందన్న ఆందోళనలు ఇప్పుడు ఆర్థిక నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. దిగుమతులు భారమై ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే వీలుందని హెచ్చరిస్తున్నారు.

### బంగారం లాంగ్ జంప్

బంగారం ధర ఒక్కరోజే భారీగా పెరిగింది. దేశీయ మార్కెట్‌లో గురువారం తులం రూ.1,400 ఎగిసింది. దీంతో ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి విలువ మళ్లీ రూ.80,000 మార్కును సమీపిస్తూ రూ.79,300 పలికింది. ఆభరణాల అమ్మకందారులు, ఇతర వ్యాపారుల నుంచి పెరిగిన డిమాండే కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.77,950గా నమోదైంది. 22 క్యారెట్ రూ.71,450 వద్ద ఉన్నది. ఇదిలావుంటే వెండి ధర ఢిల్లీలో రూ.93,000గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్స్ గోల్డ్ 2,695.40 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ 31.53 డాలర్లు పలికింది. దీపావళి సమయంలో దేశీయంగా బంగారం ధర తులం ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.82,400 పలికిన విషయం తెలిసిందే. అయితే దేశ, విదేశీ పరిణామాల నడుమ రూ.5,500 మేర పడిపోయింది. ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నది.

## మార్కెట్లకు అదానీ షాక్

### అమ్మకాల ఒత్తిడిలోకి మదుపరులు
### ఒక్కరోజే గ్రూప్ విలువ రూ.2.20 లక్షల కోట్లు ఆవిరి
### లంచం, నేరారోపణలతో 23% వరకు నష్టపోయిన కంపెనీల షేర్లు



సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్‌పై వచ్చిన దాదాపు రూ.2,240 కోట్ల (265 మిలియన్ డాలర్లు) లంచం ఆరోపణలు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లను ఒక్కసారిగా కుదిపేశాయి. దీంతో అదానీ సంస్థల షేర్లన్నీ భీకర నష్టాలకు లోనయ్యాయి. ఫలితంగా ఈ ఒక్కరోజే రూ.2.20 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోయింది. ఇది గత ఏడాది హిండెన్‌బర్గ్ రిపోర్ట్ కారణంగా గ్రూప్ సంస్థలకు వచ్చిన నష్టాల కంటే రెట్టింపునకుపైగా ఉండటం గమనార్హం. ఏడాది కనిష్ఠానికి..ఈ కేసులో అమెరికాలో గౌతమ్ అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో మదుపరులు ఆయనకు చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో ఆయా కంపెనీల షేర్ల విలువ వేగంగా పడిపోయింది. ఇలా మొత్తం 10 సంస్థల మార్కెట్ విలువ రూ.2,19,878.35 కోట్లు కరిగిపోయింది. ఈ క్రమంలో గడిచిన కొన్ని వారాలుగా భారీగా పుంజుకున్న అదానీ గ్రూప్ షేర్లకు గురువారం పెద్ద దెబ్బే తగ్గిలినైట్టెంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ అత్యధికంగా 22 శాతానికిపైగా నష్టపోయింది.

### క్రెడిట్ రేటింగ్‌కు దెబ్బ

లంచాలకు సంబంధించి గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణలు అదానీ గ్రూప్ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేస్తాయని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తెలిపింది. ఈ క్రమంలోనే ఇకపై అదానీ గ్రూప్ నిధుల సమీకరణకు వెళ్తే.. దాని సంస్థల ఆర్థిక స్థితిగతులను మదించేటప్పుడు ఆయా కంపెనీల్లోని పాలనాపరమైన అంశాలనూ తప్పకుండా లోతుగా పరిశీలిస్తామని గురువారం మూడీస్ స్పష్టం చేసింది. 'ముడుపులపై అదానీ గ్రూప్ చైర్మన్, ఇతర సీనియర్ అధికారులపై వచ్చిన నేరారోపణలు.. ఆ గ్రూప్ కంపెనీల రుణ పరపతిని దిగజారుస్తాయి' అని మూడీస్ రేటింగ్స్ పేర్కొన్నది.

### ఎల్ఐసీకి రూ.8,567 కోట్ల నష్టం

దేశీయ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. అదానీ గ్రూప్ సంస్థల్లో అత్యధికంగా పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసీకి.. తాజా పరిణామాలతో ఏకంగా రూ.8,500 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది మరి. ఏసీసీ లిమిటెడ్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో 1.36 శాతం నుంచి 7.86 శాతం వరకు ఎల్ఐసీకి వాటాలున్నాయి. మంగళవారం స్టాక్ మార్కెట్ ముగిసే నాటికి రూ.54,861 కోట్లుగా ఉన్న అదానీ గ్రూప్ స్టాక్స్‌లో ఎల్ఐసీ పెట్టుబడులు.. గురువారం మార్కెట్ ముగిసే నాటికి రూ.46,294 కోట్లకు పరిమితమయ్యాయి.

### ఒత్తిడిలో ఫండ్స్

అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు రూ.43వేల కోట్లకుపైగా పెట్టుబడులను పెట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి చెందిన ఆస్తులు గత నెల అక్టోబర్ 31 నాటికి రూ.43,456 కోట్లుగా ఉన్నాయి. ఎన్డీటీవీ మినహా మిగతా అన్ని అదానీ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఇన్వెస్ట్ చేశాయి. దీంతో ప్రస్తుతం ఈ పెట్టుబడులన్నీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

### తప్పించుకోలేడు..

గౌతమ్ అదానీ, మరికొందరిపై వచ్చిన నేరారోపణలు తీవ్రమైనవేనని, వీటివల్ల అదానీ గ్రూప్‌నకు ఆర్థికంగా, పరపతిపరంగా ఇబ్బందులు తప్పకపోవచ్చని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఈ వ్యవహారంలో సెటిల్మెంట్‌కు అవకాశాలున్నా.. అమెరికా కోర్టులోనే అదానీ గ్రూప్ పోరాడాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది హిండెన్‌బర్గ్ కేసులో భారతీయ కోర్టుల నుంచి వచ్చిన ఉపశమనం మాదిరే అమెరికా కోర్టుల నుంచీ వస్తుందనుకోవద్దని, అక్కడి చట్టాలు చాలాచాలా కఠినంగా ఉంటాయని పేర్కొంటున్నారు. లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నా.. క్రిమినల్ ఆరోపణల నుంచి బయటపడటం అంత ఈజీ కాదని తెలియజేస్తున్నారు. ఇదిలావుంటే ఈ కేసులో అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు, సహాయం తీసుకుంటామని, ఇవన్నీ నిరాధార ఆరోపణలేనని అదానీ గ్రూప్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

## లాభాల బాటలో యాపిల్ ఇండియా నికర లాభం ఎన్ని కోట్లంటే

ప్రపంచవ్యాప్తంగా యాపిల్ ఐ ఫోన్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా భారతదేశంలోని ఎగువ మధ్యతరగతి యువత యాపిల్ ఫోన్లను వాడడానికి ఇష్టపడుతూ ఉంటారు. అలాగే భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా యాపిల్ ఫోన్లను భారతదేశంలోనే రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఇండియా కళ్లు చెదిరే లాభాలను ఆర్జించింది. యాపిల్ ఇండియా లాభాల తాజా నివేదికల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యాపిల్ ఇండియా మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.67,121.6 కోట్ల ఆదాయాన్ని నివేదించింది . ఐఫోన్ అమ్మకాలు పెరిగినందు వల్ల అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 36 శాతం పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో వార్షిక లాభం రూ.2,229 కోట్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2,745 కోట్లకు పెరిగింది. టోఫ్లర్ షేర్ చేసిన కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఈ విషయం స్పష్టం అయ్యింది. తాజా జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో సహా యాపిల్ ఐఫోన్ అమ్మకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ విషయం తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఆదాయం భారీగా



47.8 శాతం పెరిగి రూ.49,321 కోట్లకు చేరుకుంది. యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్‌లు, మ్యాక్, ఐ ప్యాడ్, వేరబుల్స్‌తో పాటు ఇతర సేవలతో యాపిల్ ఇండియా దాదాపు 11 బిలియన్ల డాలర్ల విక్రయాలను ఆర్జించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కి సమర్పించిన వివరాల ప్రకారం యాపిల్ ఇండియాకు సంబంధించిన ఆదాయాలు ఇప్పటికీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కంటే తక్కువగా ఉన్నాయి. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.03 ట్రిలియన్ల అమ్మకాలను సాధించింది. అంతకు ముందు సంవత్సరంలో రూ.98,924 కోట్లుగా ఉంది. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో సామ్‌సంగ్ లాభం రూ.8,188 కోట్లుగా ఉంటే అంతకు ముందు సంవత్సరంలో ? 3,452 కోట్ల నుంచి రెట్టింపు అయింది. ఐఫోన్ అమ్మకాలతో పాటుగా యాపిల్ సంస్థ పీసీ డీల్స్‌లో కూడా పెరుగుదలను చూస్తోంది. పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లేల ఆవశ్యకత ఆధారంగా ఐప్యాడ్‌ల పెరుగుదలను చూస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో యాపిల్ బాగా రాణిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ షిప్‌మెంట్‌లు గత కొన్ని సంవత్సరాలుగా మంచి వృద్ధిని నమోదు చేశాయి. 2023లో 9.7 మిలియన్లకు చేరుకుంది. 2024లో 12 మిలియన్లకు పైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

### టాప్‌గేర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు

## మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చిన పండగల సీజన్

దేశంలో ద్విచక్ర వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నేటి కాలంలో బైక్ ప్రతి ఒక్కరికీ కనీస అవసరంగా మారింది. విద్యార్థులు, మహిళలు, పెద్దలు తమ అవసరాలకు తగినట్టుగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 11 నుంచి 14 శాతం వృద్ధిని సాధించాయి. ముఖ్యంగా పండగల సీజన్ లో చాలామంది మోటారు సైకిళ్లను కొనుగోలు చేశారు. పండగ సమయంలో వాహనాలు కొనుగోలు చేయడం మంచిదనే సెంటిమెంట్ తో పాటు వివిధ కంపెనీలు అందించిన ఆఫర్లు, తగ్గింపులు దీనికి కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో అక్టోబర్ 3 నుంచి నవంబర్ 13 వరకూ పండగల సీజన్ నడిచింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలన ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో దాదాపు 14 శాతం వృద్ధి నమోదైంది. వాహనాల విక్రయాలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం పండగలు. మన దేశంలో పండగలకు చాలా ప్రత్యేకత ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఇంటికి ఆహ్వానించి ఘనంగా జరుపుకొంటాం. అదే సమయంలో కొత్త




వస్తువులను కొనుగోలు చేయడం మన సంప్రదాయం. దాని వల్ల మంచి జరుగుతుందని, పండగ సంతోషం గుర్తుండిపోతుందని నమ్ముతారు. ద్విచక్ర వాహనం అనేది నేడు కనీస అవసరంగా మారింది. ఇది లేకపోతే రోజు వారీ పనులు ముందుకు సాగడం లేదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో వేగంగా పనులు చేసుకోవడం చాలా అవసరం. దీంతో ప్రతి ఒక్కరూ వీటి కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పండగ సీజన్ లో పాసింజర్ ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 6 శాతం పెరిగాయి. మొత్తం 6.5 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి.

అయితే పండగ సీజన్ లో రిటైల్ అమ్మకాలు బాగున్నప్పటికీ అధిక ఇన్వెంటరీ స్థాయితో పరిశ్రమ టోకు వాల్యూమ్ వృద్ధిని తగ్గించింది. ఇటీవల ముగిసిన పండగల సీజన్ ఆటోమోటివ్ పరిశ్రమకు ఉల్లాసాన్నిచ్చింది. చాలా విభాగాలలో వాహనాల విక్రయాలు జోరుగా సాగాయి. వాణిజ్య వాహనాలను మినహాయించి మిగిలినవి బలమైన పురోగతి సాధించాయి. గతేడాది అక్టోబర్ నెలలో 18.96 లక్షల యూనిట్లు అమ్ముడు కాగా.. ఈ సారి14.20 శాతం పెరిగాయి. మొత్తం 21.64 లక్షల యూనిట్లను వివిధ కంపెనీలు విక్రయించాయి. కార్లు, ఎస్ యూవీలతో పాటు ద్విచక్ర వాహనాల విక్రయాలు అత్యధిక స్థాయికి వెళ్లాయి. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం) నివేదిక ప్రకారం.. ఒక్క అక్టోబర్ నెలలోనే 3.93 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. ద్విచక్ర వాహనాల పరిశ్రమకు పండగ సీజన్ కలిసి రావడంతో తయారీ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా దేశంలో ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను ఈ అమ్మకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

## బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.

కొత్త ఫ్యాన్ కొనుగోలు


పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి









మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

### 1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

**1 / 5**

### 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

**2 / 5**

### కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

### ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

**4 / 5**



### 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.

# జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

## ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

### సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

### శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

### మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.

### సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

### ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృథా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

# గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.


**అర్ధ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

**భుజంగాసనము:** భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళు ్ళ దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు



భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.


**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.

**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

# సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి



వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలనుcబాగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

**ఈ ప్రత్యేక చెట్టు విత్తనాల నుండి సింధూరం తయారీ:**

సింధూరం చెట్టు గింజల నుండి తయారవుతుంది. ఈ చెట్టును కుంకుమ చెట్టు లేదా ఒంటె చెట్టు అంటారు. ఇది ఒక ఔషధ మొక్క, దీని వృక్షశాస్త్ర నామం బిక్సా ఒరియానా. ఇది జామ చెట్టును పోలి ఉంటుంది. ఇది 20 నుండి 25 అడుగుల పొడవు ఉంటుంది. ఒక చెట్టు నుండి ఒకటిన్నర కిలోగ్రాముల వరకు వెర్మిలియన్ విత్తనాలు వస్తాయి. సాధారణంగా దీని విత్తనాలను రంగులు అంటే వర్ణద్రవ్యం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ప్రారంభ దశలో ఈ విత్తనం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరువాత క్రమంగా ఎరుపు రంగులోకి మారుతుంది.

**వ్యవసాయం ఎక్కువగా ఎక్కడ ?**

వెర్మిలియన్ చెట్టును సూర్యకాంతి ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెంచుతారు. భారతదేశంలో దీనిని ఎక్కువగా మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లలో సాగు చేస్తారు. వెర్మిలియన్ మొక్కకు అనేక ఔషధ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని సిందూరి అని కూడా అంటారు. సౌందర్య సాధనాలలో దీనిని లిప్‌స్టిక్, హెయిర్ డై, నెయిల్ పాలిష్, లిక్విడ్ వెర్మిలియన్ తయారీకి ఉపయోగిస్తారు. దీనితో పాటు దీని సహజ రంగును పెయింట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీని మొక్కను విత్తనాలు, కోత నుండి పండిస్తారు. మీరు దానిని విత్తనాల నుండి పండిస్తే మీరు దానిని ఇంట్లో ఒక కుండ నేలలో నాటవచ్చు. సింధూరాన్ని ముందుగా తయారుచేసిన పెన్ను సహాయంతో కూడా అప్లై చేయవచ్చు.

# మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

# ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



జపాన్ జీడీపీ 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జీడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జీడీపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

# ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా




తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ు%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ్రేఎ క్్ష క్ ు ల న ు కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ు%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెళ్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్ కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. దయానా కిడ్స్ షో: కిడ్స్ దయానా షోలో చిన్న అమ్మాయి దయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.

# భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా

రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.



**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు



140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**

ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది.

# స్పోర్ట్స్

# మరో ఉదయం మూవీ

## తొలి ఇన్నింగ్స్?లో భారత్ ఆలౌట్

# ఇంగ్లాండ్ బౌలర్ పాంచ్ పటాకా

**భారత్- ఇంగ్లాండ్ ఐదో టెస్టు- టీమ్ఇండియా ఆలౌట్**

ఓవల్ టెస్టులో టీమ్ఇండియా తొలి ఇన్నింగ్స్?లో 224 పరుగులకు ఆలౌటైంది. 204-6 పరుగుల స్కోర్?తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్ కేవలం 20 పరుగులే జోడించి, మిగిలిన 4 వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ (57) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. సాయి సుదర్శన్ (38 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. మిగత బ్యాటర్లు విఫలమయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్లలో అట్కిన్సన్ 5, టంగ్ 3 వికెట్లు, వోక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు.



### 224 పరుగులకే కుప్పకూలింది

తొలి రోజే భారత్ 6 వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 9 బంతుల్లో 2 పరుగులు చేసి గస్ అట్కిన్సన్ వేసిన బంతికి గా వెనుదిరిగాడు. తర్వాత %ఖూ% రాహుల్ 40 బంతుల్లో 1 ఫోర్ సహాయంతో 14 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 35 బంతుల్లో 4 ఫోర్లతో 21 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత సాయి సుదర్శన్ (38 పరుగులు), రవీంద్ర జడేజా (9 పరుగులు), ధ్రువ్ జురెల్ (19 పరుగులు) ఫెయిల్ అయ్యారు. ఇక రెండో రోజు తొలి సెషన్?లోనే భారత్ చివరి నాలుగు వికెట్లు త్వరగా కోల్పోయింది. ఓవర్ నైట్ బ్యాటర్ కరుణ్ నాయర్ (57 పరుగులు, 109 బంతుల్లో 8 ఫోర్లు) చేసి పెవిలియన్ బాట పట్టాడు. తర్వాత వాషింగ్టన్ సుందర్ 26 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వరుసగా డకౌట్ అయ్యారు. దీంతో 224 పరుగుల వద్ద టీమ్ఇండియా తొలి ఇన్నింగ్స్ ముగిసింది.

### గస్ అట్కిన్సన్?కు 5 వికెట్లు

భారత తొలి ఇన్నింగ్స్‌లో, ఇంగ్లాండ్ బౌలర్ గస్ అట్కిన్సన్ అత్యధికంగా 5 వికెట్లు పడగొట్టాడు. 21.4 ఓవర్లలో 33 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 8 మెయిడెన్ ఓవర్లు కూడా ఉన్నాయి. యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణను అట్కిన్సన్ పెవిలియన్ పంపించాడు. అలాగే అద్భుతమైన త్రో తో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను కూడా రనౌట్ చేశాడు.

## ఆ రోజు విరాట్ బాత్రూమ్?లో

# ఏడవడం నేను చూశాను'- చాహల్

ఆ మ్యాచ్?లో విరాట్ హార్ట్?బ్రేక్- ఓటమి బాధతో ఏడ్చిన కోహ్లీ- స్వయంగా చూసిన చాహల్

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గ్రౌండ్?లో ఫుల్ అగ్రెసివ్?గా కనిపిస్తాడు. ప్రత్యర్థులు స్లెడ్జింగ్?కు పాల్పడితే వాళ్ల సంగతి అంతే ఇక. వాళ్లకు నోటితోపాటు బ్యాటుతోనూ సమాధానం చెబుతాడు. అంత అగ్రెసివ్?గా ఉండే విరాట్ ఐపీఎల్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ నెగ్గినప్పుడు కాస్త ఎమోషనల్ అయ్యారు. ఎప్పుడూ ఫైర్? మీద ఉండే విరాట్, భావోద్వేగానికి లోనవ్వడం చూసి ఫ్యాన్స్ కూడా షాక్ అయ్యారు. అయితే విరాట్ కోహ్లీ ఓ మ్యాచ్?లో ఓడిన తర్వాత బాగా ఏడ్చేశాడట. అదీనూ బాత్?రూమ్?లో కావడం గమనార్హం. ఒక్క విరాటే కాదు, టీమ్ఇండియా జట్టులోని కొంతమంది ప్లేయర్లు ఏడ్చారట. అవును, ఇది నిజమే. ఇది స్వయంగా చూసిన స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తాజాగా వెల్లడించాడు. రీసెంట్?గా ఓ పాడ్?కాస్ట్?లో పాల్గొన్న చాహల్ ఈ విషయం గురించి చెప్పాడు. 2019 వన్డే వరల్డ్?కప్ సెమీ ఫైనల్?లో టీమ్ఇండియా ఓడిన తర్వాత ఇది జరిగినట్లు తెలిపాడు. “2019 వరల్డ్?కప్ సెమీ ఫైనల్?లో ఓటమి తర్వాత విరాట్ బాత్?రూమ్?లో ఏడ్వడం నేను చూశాను. ఆ తర్వాత షేక్ హ్యాండ్ ఇచ్చే సమయంలో నేను విరాట్ పక్కనుంచి వెళ్లేటప్పుడు అతడి కళ్లలో నీళ్లు కనిపించాయి. విరాట్ ఒక్కడే కాదు. టీమ్ఇండియాలో అందరూ బాత్?రూమ్?ల్లో ఏడవడం నేను చూశాను. ధోనీకి అదే లాస్ట్ మ్యాచ్?. మేం 15 పరుగులు తక్కువ ఇవ్వాల్సింది. నేను కూడా ఉత్తమంగా బౌలింగ్ చేయాల్సింది” అని చాహల్ చెప్పుకొచ్చాడు. అలాగే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మధ్య కెప్టెన్సీలో తేడా ఏంటో కూడా షేర్ చేసుకున్నాడు. “రోహిత్ భయ్యా గ్రౌండ్?లో తనను తాను కంట్రోల్ చేసుకోవడం నాకు నచ్చుతుంది. ఇక విరాట్ భయ్య, ఎనర్జీ నచ్చుతుంది. తాను జట్టను రోజంతా అంతే ఎనర్జీగా ఉంచుతాడు. సమయం గడిచినకొద్దీ, ఇంక ఎనర్జీ పెరుగుతుందే తప్పా అస్సలు తగ్గదు” అని చాహల్ అన్నాడు. కాగా, ఆ వరల్డ్?కప్ టోర్నమెంట్?లో చాహల్ కూడా టీమ్ఇండియా జట్టు సభ్యుడు. అయితే ఆ టోర్నీలో చాహల్ రాణించినా, అసలైన ఆ మ్యాచ్?లో తేలిపోయాడు. అతడు ఒక్కడే 10 ఓవర్లలో 1 వికెట్ పడగొట్టి 63 పరుగులు ఇచ్చుకున్నాడు. దీంతో ఆ మ్యాచ్?లో తన ప్రదర్శన అద్భుతంగా లేదని, దాని పట్ల ఇప్పటికీ చింతిస్తున్నట్లు చాహల్ చెప్పాడు. ఆ మ్యాచ్?లో టీమ్ఇండియా 18 పరుగుల తేడాతో ఓడింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 240 పరుగులు చేయగా, ఛేదనలో భారత్ 49.3 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. టాపార్డర్ కేఎల్ రాహుల్ (1), రోహిత్ శర్మ (1), విరాట్ కోహ్లీ (1) ఘోరంగా విఫలమైంది. ధోనీ (50), రవీంద్ర జడేజా (77) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఈ ఓటమితో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కెమెరాల ముందటే కన్నీళ్లు పెట్టుకోవడం అభిమానులనూ బాధపెట్టింది.



# 3,148 రోజులకు తొలి హాఫ్ సెంచరీ చేసిన కరుణ్ నాయర్

**ట్రిపుల్ సెంచరీ తర్వాత 8ఏళ్లకు!**

**98 బంతుల్లో 52 పరుగులు చేసి తొలిరోజు అజేయంగా నిలిచిన నాయర్**

**ఎనిమిదేళ్ల క్రితం 303 పరుగులు చేసిన ఈ ఆటగాడు హాఫ్ సెంచరీ కోసం ఏకంగా 8ఏళ్లు నిరీక్షించాల్సి వచ్చింది.**

భారత క్రికెట్‌లో ఒకప్పుడు తారాజువ్వలా దూసుకొచ్చి అంతలోనే తెరమరుగైన క్రికెటర్ కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు ఫార్మాట్?లో సత్తా చాటాడు. ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్‌లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన నాయర్, భారత్‌కు దన్నుగా నిలిచాడు. దాదాపు దశాబ్దం క్రితం ఇంగ్లండ్‌పై చేసిన అజేయ ట్రిపుల్ సెంచరీ తర్వాత, టెస్టుల్లో



అతని మొదటి 50ం స్కోరు ఇదే కావడం విశేషం. అంటే సరిగ్గా 3,148 రోజుల నిరీక్షణ తర్వాత కరుణ్ నాయర్ యాభైకి పైగా పరుగులు చేయడం ఇప్పుడే కావడం గమనార్హం. ఈ సిరీస్‌లోని మొదటి మూడు టెస్టుల్లో కరుణ్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. మొదటి టెస్టులో ఓ ఇన్నింగ్స్?లో ఏకంగా డకౌట్ అయ్యాడు, మరో ఇన్నింగ్స్ లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 31, 26 పరుగులు చేశాడు. మూడో టెస్టులో 40 పరుగులు చేసి కొంత ఆశలు రేపినప్పటికీ, తర్వాతి ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో నాలుగో టెస్టుకు అతన్ని జట్టు నుంచి తప్పించారు. అయితే, చివరిదైన ఐదో టెస్టుకు మళ్లీ అతనికి అవకాశం దక్కింది, ఈసారి అతను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు.

ఈ 50ం ప్రత్యేకత ఇదే

మామూలు పరిస్థితుల్లో ఆడితే కరుణ్ నాయర్ అర్ధ సెంచరీకి ఇంత ప్రాముఖ్యం లభించేది కాదు. ఓవల్ పిచ్ పచ్చగా, బౌలర్లకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో, పైగా మబ్బులు కమ్మేసిన వాతావరణంలో బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్‌మెన్‌లకు సవాలుగా మారింది. భారత జట్టు 83/3 తో కష్టాల్లో ఉన్నప్పుడు కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. తన అనుభవాన్ని రంగరించి బ్యాటింగ్ చేస్తూ 98 బంతుల్లో 52 పరుగులు

# వాసాలు కాదు కదిలిపోయేవి కూసాలు!



నటసింహ బాలకృష్ణ నోట పవర్ ఫుల్ డైలాగ్ వదిలితే ఎలా ఉంటుందో? చెప్పాల్సిన పనిలేదు. ఫ్యాన్స్ లో పూనకాలు లేస్తాయి..థియేటర్లు దద్దరిల్లిపోతాయి.

### వాసాలు కాదు కదిలిపోయేవి కూసాలు!

నటసింహ బాలకృష్ణ నోట పవర్ ఫుల్ డైలాగ్ వదిలితే ఎలా ఉంటుందో? చెప్పాల్సిన పనిలేదు. ఫ్యాన్స్ లో పూనకాలు లేస్తాయి..థియేటర్లు దద్దరిల్లిపోతాయి. ఈ తరహా వైబ్ క్రియేట్ చేయడం అన్నది బాల య్యకి మాత్రమే సాధ్యమైంది. ఇండస్ట్రీలో ఎంత మంది హీరోలున్నా? ఎలాంటి డైలాగులు చెప్పినా? రాని హైప్ బాలయ్య డైలాగులకు మాత్రం నల్లేరు మీద నడకలా సాధ్యమవుతుంది. బాలయ్య లో ఈ తరహా కోణాన్ని.. స్క్రీన్ ప్రజెన్స్ ని బోయపాటి పక్కాగా ఎగ్జిక్యూట్ చేస్తారు. అందుకే ఆ కాంబినేషన్ లో ఇంత వరకూ వైఫల్యం అన్నది లేదు.

### ఆ మూడింటిని మిక్సీలో

'సింహ', 'లెజెండ్', 'అఖండ' తో హ్యాట్రిక్ నమోదు చేయగలిగారు. బాలయ్యకు ఓ కొత్త ఇమేజ్ ను తీసుకు రాగలిగారు. ప్రస్తుతం ఇద్దరి కాంబినేషన్ లో భారీ అంచనాల మధ్య 'అఖండ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఆ మూడు సినిమాలను మించిన పవర్ ఫుల్ డైలాగులుంటాయని అంచనాలు స్కైని టచ్ చేస్తున్నాయి. ఆ మూడు సినిమాలను మిక్సీలో వేసి తిప్పికే 'అఖండ 2' అనే అద్భుతం ఉంటుందని ఓ సెక్షన్ ఆడియన్స్ లో ఎంతో ఎగ్జైట్ మెంట్ కనిపిస్తోంది.

### సిసలైన శివ తాండవం

బాలయ్య ఎలివేషన్ పీక్స్ లో ఉంటుందని, నెవ్వెర్ బిఫోర్ సీన్స్ తో? సిసలైన శివ తావడం ఎలా ఉంటుం దో %-%అఖండ2%-% లో చూపించబోతున్నాడని ఎదురు చూస్తున్నారు. అందుకు తగ్గట్టే సినిమా ఆద్యంతం ఎగ్జో టిక్ లోకేషన్లలో చిత్రీకరణ పూర్తి చేస్తున్నారు. ఎక్కువ భాగం షూటింగ్ అంతా ప్రత్యేక సెట్ల నడుమ హైద రాబాద్ లో....కొన్ని కీలక సన్నివేశాలను కుంభమేళాలోనూ చిత్రీకరించిన సంగతి తెలిసిందే. అవసరం మేర విదేశీ లొకేషన్లకు వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.

### యాక్షన్ పీక్స్ లో

ఈ నేపథ్యంలో సినిమాకు సంబధించి ఓ పవర్ ఫుల్ డైలాగ్ లీకైంది. ప్రత్యర్థులపై %-%అఖండ%-% దాడి చేసే క్రమంలో బాలయ్య 'కదిలిపోయేది వాసాలు కాదు కూసాలు' అంటూ తెగబడుతాడట. ఆ యాక్షన్ సీన్ పీక్స్ లో స్టంట్ మాస్టర్లు డిజైన్ చేసారట. శరీర భాగాల్లో ప్రతీ బోన్ పార్ట్ కదిలిపోయేలా ఆ యాక్షన్ సీన్ ఉంటుందట. దాన్ని బేస్ చేసుకునే బోయపాటి రైటర్లతో 'వాసాలు కాదు కదిలిపోయేది కూసాలు' అనే డైలాగ్ రాయించినట్లు తెలుస్తోంది. ఈ యాక్షన్ సీన్ ఇంటర్వెల్ బ్యాంగ్ లో వస్తుందిట.

# టైర్ 2 హీరోలలో టాప్ ఓపెనింగ్స్..



ఈ ఇద్దరిదే హవా! ముఖ్యంగా టాప్ స్టార్ సినిమాలకు మాత్రమే కాదు, మిడిల్ రేంజ్ లేదా యంగ్ జనరేషన్ హీరోల సినిమాలకు కూడా ఫస్ట్ డే వసూళ్లు భారీగా ఉండడం ఇటీవల కాలంలో సాధారణంగా మారింది. తెలుగు సినిమా పరిశ్రమలో ఓపెనింగ్ డే కలెక్షన్లు ఎప్పుడూ హాట్ టాపిక్. ముఖ్యంగా టాప్ స్టార్ సినిమాలకు మాత్రమే కాదు, మిడిల్ రేంజ్ లేదా యంగ్ జనరేషన్ హీరోల సినిమాలకు కూడా ఫస్ట్ డే వసూళ్లు భారీగా ఉండడం ఇటీవల కాలంలో సాధారణంగా మారింది. ముఖ్యంగా నాని, విజయ్ దేవరకొండ లాంటి హీరోలు కేవలం నటనతోనే కాదు, తమ మార్కెట్ సత్తా కూడా చూపిస్తున్నారు. ఈసారి వారి సినిమాల ఓపెనింగ్స్ టాలీవుడ్‌లో ప్రత్యేకంగా నిలిచాయి. యంగ్ హీరోల మార్కెట్ ఎక్కడికి చేరిందంటే%ౌ చాశ్రీంశీ - కింగ్డమ్ %జం% నరసింహ.. బుకింగ్స్ లో అప్పర్ హ్యాండ్ ఎవరిది? టాలీవుడ్‌లో మెయిన్ స్ట్రీమ్ నుంచి నేటితరం యువ హీరోలు వచ్చినప్పటి నుంచి, వీరి సినిమాల ఓపెనింగ్స్ ట్రేడ్ లో కొత్త బెంచ్ మార్క్‌లను ఏర్పరిచాయి. హిట్ 3, దసరా, కింగ్‌డమ్ వంటి సినిమాలు సాధించిన ఫస్ట్ డే వసూళ్లు చూస్తే, యూత్ ఫాలోయింగ్ ఎంత ఉందో స్పష్టంగా తెలుస్తోంది. గతంలో ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం పెద్ద హీరోలకు మాత్రమే సాధ్యమయ్యేది. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. ప్రమోషన్స్, సంగీతం, ట్రైలర్ అంచనాలు, సోషల్ మీడియా హవా ఇవన్నీ కలిసి యంగ్ హీరోలకు సూపర్ ఓపెనింగ్స్ తీసుకొస్తున్నాయి. %చాశ్రీంశీ =ఖుం% - వాసాలు కాదు కదిలిపోయేవి కూసాలు! ఫస్ట్ డే కలెక్షన్స్ ఈ మధ్యకాలంలో టాలీవుడ్‌లో విడుదలైన యంగ్ జెన్ హీరోల సినిమాల్లో, నాని నటించిన 'హిట్ 3' ఫస్ట్ డే వరల్డ్ వైడ్‌గా రూ.35 కోట్లకు పైగా వసూలు చేసి సంచలనం సృష్టించింది. ఇది నాని కెరీర్‌లోనే కాదు, నాని బిగ్ సినిమాల క్యాటగిరీలో ఓ రికార్డ్. అలాగే నాని 'దసరా' కూడా హాలిడే రిలీజ్‌తో రూ.34 కోట్ల వసూళ్లను అందుకుంది. లేటెస్ట్ గా విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన 'కింగ్‌డమ్' రూ.33 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఈ మూడు సినిమాలు వరుసగా తక్కువ సమయంలోనే ఇంత భారీ వసూళ్లు రాబట్టడం విశేషం. పెద్ద హీరోల సినిమాల రేంజ్ లోనే ఇవి నిలిచాయి. ఈ భారీ ఓపెనింగ్స్‌కి ప్రధానంగా కారణాలు కొన్ని స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ క్రేజ్‌తో పాటు, రిలీజ్ ముందు నుంచే అంచనాలు పెంచేలా ప్రమోషనల్ ఈవెంట్స్, ట్రైలర్స్, సోషియల్ మీడియా ఇంటరాక్షన్ బాగా పెరిగాయి. - ఈ హీరో ఓటీటీకే పరిమితం కావాల్సిందేనా..? యంగ్ జనరేషన్ నాన్ బిగ్గీస్ తెలుగు సినిమాల వరల్డ్‌వైడ్ డే 1 బిగ్గెస్ట్ ఓపెనింగ్స్: 3 - 35 కోట్లకు పైగా దసరా - 34 కోట్లకు పైగా కింగ్డమ్ - 33 కోట్లు (అంచనా) యంగ్ హీరోలపై మరోసారి ట్రేడ్ ఫోకస్ ముఖ్యంగా యువత ఇలాంటి కంటెంట్ ఉన్న సినిమాలపై ఆసక్తిగా ఉండటం, ఫస్ట్ డే టికెట్ బుకింగ్స్ కు దారితీస్తోంది. ఇటీవల సినిమా ప్రమోషన్లు పెద్ద ఎత్తున మలుపు తిరగడంతో, యంగ్ హీరోల మార్కెట్ పెరగడానికి ఇవి కీలకమైన అంశాలు. ఇకపై టాలీవుడ్‌లో యంగ్ జనరేషన్ హీరోల సినిమాల మీద ట్రేడ్ వర్గాలు ప్రత్యేక దృష్టి పెట్టనున్నాయి. చిన్న హాలిడే అయినా, సరిగ్గా ప్రమోషన్ చేసినా, కంటెంట్ బాగుంటే ఫస్ట్ డే వసూళ్లు స్టార్స్ స్థాయిలో రావొచ్చని హిట్ 3, దసరా, కింగ్‌డమ్ సినిమాలు నిరూపించేశాయి. ఇది బిజినెస్ పరంగా నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్స్‌కు కొత్త హోప్స్ ఇచ్చేలా ఉంది.

# సామ్ 'ఫ్యామిలీ మ్యాన్' మూడో పార్ట్..

ఈసారి మరింతగా... ఇప్పటికే షూటింగ్ పనులు పూర్తి చేసుకున్న సీజన్ 3.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు రెండు సీజన్స్ రాగా.. ఆడియన్స్ ను విపరీతంగా అలరించాయి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన ఆ సిరీస్ రెండు పార్టులు.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఓ రేంజ్ లో సందడి చేశాయి. అనేక రికార్డులు కూడా క్రియేట్ చేశాయి. ఇప్పుడు ముచ్చటగా మూడో పార్ట్ రానుంది. స్పై యాక్షన్ థ్రిల్లర్ జోనర్ లో రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3.. త్వరలో అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలోనే అందుబాటులోకి రానుంది. రీసెంట్ గా మేకర్స్ టీజర్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అందరినీ ఆకట్టుకుని.. మంచి అంచనాలు క్రియేట్




చేసింది టీజర్. - కింగ్డమ్ నరసింహ.. బుకింగ్స్ లో అప్పర్ హ్యాండ్ ఎవరిది? టీజర్ లో మనోజ్ బాజ్‌పాయ్ తాను రిలేషన్ షిప్ మేనేజర్ అంటూ పరిచయం చేసుకోగా.. పాతాళ్ లోక్ యాక్టర్ జైదీప్ అహ్లావత్ మూడో పార్ట్ లో విలన్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నార్త్ ఈస్ట్ బ్యాక్ డ్రాప్ లో సీజన్ 3 ఉండనున్నట్లు అర్థమవుతుంది. షరీబ్ హష్మి, ఆశ్లేష ఠాకూర్, శరద్ ఖేల్కర్, సందీప్ కిషన్ తదితరులు కనిపించనున్నారు. ఇప్పటికే షూటింగ్ పనులు పూర్తి చేసుకున్న సీజన్ 3.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అయితే వెబ్ సిరీస్ లవర్స్.. ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. రీసెంట్ గా మూడో సీజన్.. ముందు వాటి కన్నా డార్కర్.. మరింత ఇంటెన్స్ తో ఉంటుందని దర్శన్ కుమార్ తెలిపారు. కథాంశానికి మూడో సీజన్ ప్రధాన ముందడుగు గా అభివర్ణించారు. - వాసాలు కాదు కదిలిపోయేవి కూసాలు! కాగా, 2019 సెప్టెంబర్ 20న ది ఫ్యామిలీ మ్యాన్ తొలి సీజన్ రిలీజై ఓ రేంజ్ లో అలరించింది. దానికి సీక్వెల్ గా 2021 జూన్ 4న ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 స్ట్రీమింగ్ లోకి వచ్చి సూపర్ సక్సెస్ అందుకుంది. రెండూ మంచి విజయాన్ని సాధించాయి. సెకండ్ సీజన్‌లో సమంత నటించడంతో సౌత్ లో కూడా మంచి ఆదరణ దక్కింది. భారత గూఢచార విభాగంలో వర్క్ చేసే ఓ వ్యక్తి, అతని కుటుంబం.. విధి నిర్వహణలో ఎదురయ్యే పరిస్థితులను ఇప్పటి వరకు రెండు సీజన్స్ లో చూపించారు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com